సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
ఆదివారం | 20 అక్టోబరు 2024 | పేజీలు 8

# డోన్ అభివృద్ధికి తోడ్పడండి

- ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే కోట్ల విన్నపం
- విజయవాడ వరద బాధితులకు రూ.32లక్షల సహాయం


రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు చెక్కును అందజేస్తున్న డోన్ ఎమ్మెల్యే కోట్ల

**డోన్, మేజర్ న్యూస్ :** డోన్ నియోజకవర్గం అభివృద్ధి కోసం అన్ని రకాలుగాసహకారంఅందించాలని ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేశారు. ఆయన శనివారం అమరావతిలోని సచివాలయంలో డోన్అభివృద్ధికి సంబంధించిన పలు ప్రతిపాదనలను అందజేశారు. ప్రధానంగా డోన్ నియోజకవర్గం నుంచి నంద్యాల, పత్తికొండ, కోడుమూరు పట్టణాల వైపు రహదారులను పూర్తి స్థాయిలో అభివృద్ధి మిగతా 2లో


నేలవాలిన వరి పైరు


మొలకెత్తిన మొక్కజొన్న కంకులు

- తడిసి ముద్దైన మొక్కజొన్న, వరి పంటలు
- వందల ఎకరాల పంట నష్టం తుఫాన్ ప్రభావంతో
- నష్టపోయామంటూ రైతన్నల ఆవేదన

**బండిఆత్మకూరు, మేజర్న్యూస్ :** దేశానికి అన్నం పెట్టే అన్నదాతల వైపు కన్నెత్తి చూసేవారు లేక అన్నదాత మనసు కలత చెందింది. భూ తల్లిని నమ్ముకొని ఆరుగాలం కష్టపడి ఎండా, వాన లెక్క చేయకుండా కష్టపడే అన్నదాతల గుండె పగిలినంత పనైంది. లక్షల రూపాయలు వెచ్చించి వ్యవసాయం చేసే రైతుల కష్టాలను కనికరించే నాథుడు కరువయ్యారని బండి ఆత్మకూరు మండల రైతులు ఆవేదన చెందుతున్నారు. వివరాల్లోకి వెళ్లితే... బండిఆత్మకూరు మండలంలోని యర్రగుంట్ల గ్రామంలో రైతులు ఆరుతడి పంటలైన మొక్కజొన్న పొగాకు, మినుము, సోయా చిక్కుడు, జొన్న తదితర వాణిజ్య పంటలు వేస్తుంటారు. గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న తుఫాన్ ప్రభావంతో గ్రామంలోని రైతుల మొక్కజొన్న పంట వందల మిగతా 2లో

## మొక్కజొన్న రైతు
# మొర ఆలకించేదెవరు


వర్షం కారణంగా తడిసిన మొక్కజొన్న పైరు

- జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు
- ప్రస్తుతం నీటిమట్టం 884.70 అడుగులు నీటి నిల్వ
- కుడి,ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం డ్యామ్ నుంచి నాగార్జునసాగర్కు నీటి విడుదల కొనసాగుతోంది. ఇటీవల వర్షాలకు శ్రీశైలానికి వరద ప్రవాహం మరలా పెరిగింది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి మట్టం చేరుకోవటంతో శుక్రవారం ఒక్క గేటు ద్వారా నీటి విడుదలను జల వనరుల శాఖ అధికారులు ప్రారంభించారు.ఎగువ ప్రాంతాల నుంచి వరద ప్రవాహం పెరగటంతో శనివారం మరో 3 గేట్లను ఎత్తి మొత్తంగా నాలుగు గేట్ల ద్వారా 1,11,932 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయంపూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు నీటి నిల్వ సామర్థ్యం 215.807 టీఎంసీలు కాగా ప్రస్తుతం నీటిమట్టం 884.70 మిగతా 2లో

## శ్రీశైలం డ్యాం
# నాలుగు గేట్లు ఎత్తివేత


శ్రీశైలం డ్యాం నాలుగు గేట్ల నుండి నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

# అమ్మ దొంగ..


7 లో
ఎమ్మెల్యే మిత్రుడు డాక్టర్ రవి కిరణ్ కబ్జా చేసిన ఖాళీ స్థలం

# రైతుల కష్టం అతలాకుతలం

- గాలి,తుఫానుకు నేలకొరిగిన "వరి పంటలు"
- 100 ఎకరాలకు పైగా పంట నష్టం
- లబోదిబోమంటున్న రైతులు

**కోసిగి మేజర్ న్యూస్:** మంచి వర్షాలు కురవడంతో కోటి ఆశలతో పంటను పండించుకున్న రైతు సంతోషం తుఫానుకు వారి కష్టం అతలాకుతలం అయిపోయిన సంఘటన కడదొడ్డి గ్రామ పొలాల్లో కనిపించింది. మిగతా 2లో


నేలకొరిగిన వరిపంటను చూపుతూ ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు

# మద్యం షాపు తొలగించాలని "తమ్ముళ్ల" బెదిరింపులు

- దైవందిన్నెలో బరితెగింపుతో ఉద్రిక్తత పరిస్థితులు
- చంపేస్తాం అంటున్నారంటూ పోలీసులకు,ఉన్నత అధికారులకు ఫిర్యాదు
- సిఎం ఆదేశాలు ఇక్కడ పాటించరా..!



2 లో

# నకిలీ పేర్లతో అక్రమ వసూళ్లకు.. సంకెళ్లు

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** రహదారులపై నకిలీ పేర్లతో అక్రమ వసూళ్లకు పాల్పడుతు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న వ్యక్తులకు ఓర్వకల్లు పోలీసులు సంకెళ్లు వేశారు. ఈ సంఘటనపై మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో కర్నూలు డి.ఎస్.పి బాబు ప్రసాద్, రూరల్ సీఐ మిగతా 2లో



సూర్య

ఆదివారం | 20 అక్టోబరు 2024

# శ్రీశైలం డ్యాం నాలుగు గేట్లు ఎత్తివేత

(మొదటి పేజి తరువాయి)

అడుగులు నీటి నిల్వ సామర్థ్యం 213.8824 టీఎంసీలుగా నమోదైంది.జూరాల, తుంగ భద్ర, హంద్రీ నదుల ద్వారా 1,90,828 క్యూసెక్కుల వరద నీరు వచ్చి శ్రీశైలం డ్యాంకీ చేరింది.కుడి,ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 68,039 క్యూసెక్కుల నీటిని అదనంగా నాగార్జున సాగర్ కు విడుదల చేస్తున్నారు.వీకెండ్ సందర్భం గా శ్రీశైలం వచ్చే యాత్రికులకు అటు ఆధ్యాత్మికంతో పాటు ఇటు ఆహ్లాదం దక్కనుంది.

# మొక్కజొన్న రైతు మొర ఆలకించేదెవరు

(మొదటి పేజి తరువాయి)

ఎకరాల్లో తుఫాన్ ప్రభావానికి తడిసి ముద్దైంది. మొక్కజొన్న పంట తీరా తుది దశకు చేరుకునే సమయంలో వరుణుడు కనికరించకపోవడంతో తుఫాన్ ప్రభావంతో చేతికి అందిన పంట నేలపాలై మొక్కజొన్న కంకులకు మొలకలు వచ్చాయి. అయితే వీరిని కనికరించే నాథుడే కరువయ్యారు. వందల ఎకరాల్లో మొక్కజొన్న దెబ్బతిన్న విషయాన్ని అధికార యంత్రాగానికి తెలిసినప్పటికి వారు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం గమనార్హం. లక్షల రూపాయలు వెచ్చించి పంటలు సాగు చేసిన రైతులకు అల్పపీడనం ప్రభావంతో కన్నీరే మిగిలింది.

**వరి రైతు కంట కన్నీరు..:** బండిఆత్మకూరు మండలంలోని బండిఆత్మకూరుతోపాటు పార్నపల్లె, కాకనూరు, వెంగల్‌రెడ్డిపేట, కడమలకాల్వ, సంతజూటూరు, పెద్దదేవళాపురం తదితర గ్రామాల్లో అధిక శాతం వరి పంటను సాగు చేస్తారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల వరి పంట కంకి దశలో ఉన్న సమయంలో నేలవాలింది. ఈ నేపథ్యంలో ఈ నెల 22వ తేదీన మళ్లీ తుఫాన్ వచ్చే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలుపుతున్న సందర్భంగా రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ తుఫాన్ ఇలాగే కొనసాగితే మండల వ్యాప్తంగా రైతుకు దిగుబడి ఇంటికి వచ్చే పరిస్థితి లేదని రైతాంగం పూర్తిగా దెబ్బతింటుందని రైతులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు తమ గోడును వినాలని తమను ఆదుకోవాలని బండిఆత్మకూరు మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రైతుల కష్టం అతలాకుతలం

(మొదటి పేజి తరువాయి)



నేలకొరిగిన వరిపంట

కడదొడ్డి గ్రామానికి చెందిన దాదాపుగా 100ఎకరాలకు పైగా వరిపంట భయంకరమైన గాలి, తుఫానుకు వరిపంట నేలమట్టం కావడం జరిగింది. ఒకవైపు మంచి వర్షాలు వచ్చాయన సంతోషపడాలో ఆ వర్షాల వల్లే పండిన పంటలు దెబ్బతిన్నాయని బాధపడాలో తెలియని పరిస్థితిల్లో రైతులు కొట్టమిట్టాడుతున్నారు. వరిపంటతోపాటు పత్తి, వేరుశనగ, ఉల్లి వంటి పంటలు కూడా ఈ తుఫానుకు పరిచి పూర్తి నాశనం అయినట్లు రైతులు లబోదిబో మంటున్నారు. కడదొడ్డి గ్రామానికి సంబంధించిన రైతులు నర్సన్న, రామిరెడ్డి, నాగప్ప అనే రైతులతో పాటు మరికొంతమంది రైతుల వరిపంట పూర్తిగా దెబ్బ తినడంతో లక్షల్లో ఆస్తినష్టం జరిగినట్లు రైతులు వాపోతున్నారు.కావున ప్రభుత్వంతమనిఆదుకోవాలనిప్రభుత్వాన్నిడిమాండ్ చేస్తున్నారు.

# ఉద్యోగం ఇప్పిస్తానని రూ. 24 లక్షల స్వాహా

**ఇద్దరు మోసగాళ్లు అరెస్టు..కేసు నమోదు**

**కర్నూల్ క్రైమ్ మేజర్ న్యూస్ :** కర్నూల్ క్లబ్‌లో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న ఆర్. మురళీమోహన్ అనే వికలాంగుడికి ఉద్యోగం ఇప్పిస్తామని 24 లక్షలు వసూలు చేసిన ఇద్దరు మోసగాళ్ల పై రెండవ పట్టణ పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నందికొట్కూరుకు చెందిన తస్లీమా అనే మహిళ కర్నూలులోని రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్ కప్పల నగర్‌కు చెందిన సాదిక్ అనే ఇద్దరు వ్యక్తులు గత రెండు సంవత్సరాల నుంచి అతని దగ్గర విడతల వారీగా రూ.24 లక్షలు తీసుకొని ఉద్యోగం ఇప్పిస్తానని మాయమాటలతో మోసంచేశారు.మోసపోయిన ఆర్ మురళీమోహన్ వారిని డబ్బులు అడుగుతున్న లేవు, ఇవ్వలేము అని చెప్పడంతో శనివారం రెండో పట్టణ పోలీసులు ఆశ్రయించారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నమని రెండో పట్టణ పోలీసులు తెలిపారు.

# ముగులదొడ్డిలో గ్రామసభ




**కోసిగి,మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ముగులదొడ్డి గ్రామంలో తహశీల్దార్ నిత్యానందరా జులు, డిప్యూటీ తహశీల్దార్ రుద్ర గౌడు ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. ఈ గ్రామ సభలో రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు మంచి అవకాశం అన్నారు. అలాగే తమ భూములకు సంబంధించిన ఏదైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని వారు సూచించారు. రెవెన్యూ గ్రామసభలు రైతుల కొరకే ప్రభుత్వం ఏర్పాటుచేయడం జరిగిం దన్నారు. సమస్యలుంటే పరిష్కరించుకోవాలని రైతులను కోరారు.ఆర్ఐ శ్రీరాములు, తిక్కస్వామి, సర్పంచ్ శివలింగమ్మ, పంచాయితీ కార్యదర్శి అనురాధ విఆర్ఓ రామంజి రామంజి, పాల్గొన్నారు.

# డోన్ అభివృద్ధికి తోడ్పడండి

(మొదటి పేజి తరువాయి)

చేయాలని కోరారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పిస్తూ అన్ని ప్రధాన గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఇటీవల గ్రామ పంచాయితీలకు నిధులను కేటాయించి వాటి అభివృద్ధికి తోడ్పడినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇక నియోజకవర్గంలోని డోన్, ప్యాపిలి, బేతంచెర్ల మండలాల్లోని గ్రామాలతో పాటు పట్టణాల్లో కూడా తాగునీటి సమస్య ఉందని ఆయన సీఎం దృష్టికి తీసుకుపోయారు. ఇందుకు గాజులదిన్నె, గోరుకల్లు జలాశయాలతో హంద్రీనీవా కాలువ నుంచి నీటిని తరలించేందుకు అవరసమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గాజులదిన్నె నుంచి 20 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన తాగునీటి పైపు లైను నేటి ప్రజావసరాలకు సరిపోవడం లేదని ఆయన చంద్రబాబు దృష్టికి తీసుకుపోయారు. ప్రస్తుత అవసరాలకు తగ్గట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే గోరుకల్లు జలాశయం నుంచి బేతంచెర్లకు తాగునీటి పంపిణీ చేసే పథకంలోని లోపాలను సరిదిద్ది ప్రజావసరాలకు తగిన విధంగా ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని కోరారు. ఇక ప్యాపిలి మండలానికి గాజులదిన్నె, హంద్రీనీవా కాలువ ద్వారా తాగునీటిని సరఫరా చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి కోరారు. ఇక రైతులు పంట సాగు కోసం హంద్రీనీవా నుంచి నియోజకవర్గంలోని పలు చెరువులకు నీటిని తరలించేందుకు ఉన్న ప్రతిపాదనలను వేగంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీని కారణంగా రైతులు నష్టాలకు గురికాకుండా ఉంటారని ఆయన సూచించారు. నియోజకవర్గంలోని చెరువుల అభివృద్ధికి కూడా నిధులు మంజూరు చేయాలని కోట్ల సూచించారు. ఐటీ రంగంలో విశేష అభివృద్ధి సాధించిన హైదరాబాదు, బెంగుళూరు నగరాలకు మధ్యలో డోన్ పట్టణం ఉందని గుర్తు చేశారు. డోన్ పట్టణం కర్నూలు విమానాశ్రయానికి అతి సమీపంలో ఉండటంతో పాటు పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన సాగుకు పనికి రాని ప్రభుత్వ భూమి ఉందని తెలిపారు. ఈ భూమిలో పారిశ్రామిక, ఐటీ సంస్థలను ఏర్పాటు చేస్తే వెనుకబడిన కర్నూలు, అనంతపురం జిల్లాల యువతకు ఉపాధిని కల్పించవచ్చని కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డికి తెలిపారు. ఇందుకు స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు మాట్లాడుతూ అత్యంత ప్రధానమైన తాగు,సాగునీటి పథకాల విషయంలో తక్షణం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. డోన్ పట్టణంలో పారిశ్రామిక అభివృద్ధికి ఉన్న వనరుల ను పరిశీలించాలని ఆదేశాలు జారీ చేస్తానని వెల్లడిరచారు. గ్రామీ ణాభివృద్ధికి కేంద్రం ఇచ్చే నిధులతో పాటు రాష్ట్రం కూడా నిధులను కేటాయిస్తోందని వాటితో రహదారుల నిర్మాణపనులు చేపడతామనిహామీ ఇచ్చారు.

**వరద బాధితుల సహాయం కోసం రూ.32లక్షలు :** విజయవాడ వరద బాధితుల కోసం డోన్ నియోజకవర్గ ప్రజల నుంచి సేకరించిన రూ.32లక్షల నిధులకు సంబంధించిన చెక్కును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అందజేశారు. వరదల సమయంలో రూ.12 లక్షల విలువైన నిత్యావసర వస్తువులను డోన్, బేతంచెర్ల, ప్యాపిలి మండల నాయకులు విజయవాడకు తీసుకువచ్చి ప్రజలకు పంపిణీ చేశారని కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి సీఎం చంద్రబాబుకు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఫోటో ఆల్బమ్ కూడా ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ సీనియర్ నేత లక్కసాగరం లక్ష్మిరెడ్డి, యువనేత కోట్ల రాఘవేంద్రా రెడ్డి, న్యాయవాది శ్రీనివాస భట్టు తదితరలు పాల్గొన్నారు.

# మద్యంషాపు తొలగించాలని "తమ్ముళ్ల" బెదిరింపులు

(మొదటి పేజి తరువాయి)

**ఎమ్మిగనూరు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఎమ్మిగ నూరు మండల పరిధిలో మద్యం దుకాణం దక్కిం చుకున్న వ్యక్తిని తాను పెట్టిన చోటునుండి మద్య ం దుకాణం ఎత్తేయ్యాలని తెలుగు తమ్ముళ్లు బెదిరింపులకు పాల్పడుతున్నారని మద్యందుకాణం యజమాని పోలీసులకు రక్షణ కల్పించాలని మొరపెట్టుకున్నారు. తమ్ముళ్ల బరితెగించి బెదిరింపులకు పాల్పడటంతో మండల పరిధిలోని దైవందిన్నె గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకున్నాయి.. బాధితుడు ఇచ్చిన పిర్యాదులోని వివరాలు పరిశీలిస్తే ఇటీవల ప్రభుత్వం వేసిన మద్యం టెండర్లులో దుకాణం నెంబర్ 56ను ఎమ్మిగనూరు రూరల్ పరిధిలో వెంకటేశ్వరరెడ్డి దక్కించుకున్నారు. సదరునెంబరు గల మద్యం దుకాణం దైవందిన్నె గ్రామంలో ఉంటున్నందున వెంకటేశ్వరరెడ్డి 16వ తేదిన అదే గ్రామంలో తనకు దక్కిన నెంబరుతో మద్యం దుకాణం ఆరంభించారు. ఇది జీర్ణించుకోలేని తెలుగుదేశం నాయకులు వెంకటేశ్వరెడ్డిపై మరుసటిరోజు నుండి మద్యం దుకాణం మా పార్టీ తరుపున ఇక్కడ పెట్టనున్నటు బెదిరింపుల పర్వం మొదలెట్టారు. ఇందుకు ఎమ్మిగనూరు టిడిపి..! నాయకుడి ముఖ్య అనుచరుడి హస్తం ఉన్నట్టు పిర్యాదులో వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు., తమరు ఇక్కడి నుండి మద్యం దుకాణం ఎత్తేస్తారా.. లేక చంపెయ్యాలా అనే లాంటి బెద రింపులకు పాల్పడ్డారని ఆయన అందులో పొందపరిచారు. వెంకటేశ్వరరెడ్డిని బెదిరించిన వారిలో తిమ్మాపురం ఉప్పర అంపయ్య, తుంబళం వెంకటేష్, దైవందిన్నె రామచంద్ర, తోట రామాంజినేయులు ఆయన తమ్ముళ్లుతో పాటుమరీ కొందరు మద్యం దుకాణం తెరిస్తే ధ్వంసం చేస్తామని దుకాణం ముందు దౌర్జన్యంకు పాల్పడుతున్నారన్నారు. దుకాణం ముందు బందోబస్తు నిర్వహించాలని పోలీసులకు రక్షణ కోరారు. ఇదిలా ఉండగా నిన్నటికి నిన్న మద్యం, ఇసుక పాలసీల్లో ప్రజాప్రతినిదుల హస్తం పెట్టి ప్రభుత్వానికి చెడ్డపేరు తేకూడదని తేల్చి చెప్పిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు ఎమ్మిగనూరు నాయకులు బేఖాతరు చేశారనే ఆరోపణలు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఈ సంఘటనతో బాహాటంగా భయట పడ్డాయనే రాజకీయ విశ్లేషకులు మాట్లాడు కుంటున్నారు. బాస్‌ది ఓ మాట ఇక్కడ అనుసరించడం మరో ఆట అన్నచందంగా ఉందన్నది ప్రధాన ఆరోపణ.వేంకటేశ్వరరెడ్డి సదరు పిర్యాదును జిల్లా, రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులకు పంపడం జరిగిందన్నారు. మద్యం పాలసీలో లక్కుకొట్టిన వారు వారి పరిధిలో ఎక్కడైనా మద్యం దుకాణం ఏర్పాటు చేసుకునే వెసులుబాటు ఉండ టంతో ఇలాంటి ఉద్రిక్త పరిస్థితులు దాపరిస్తున్నాయ నేదానిలో అతిసయోక్తి లేదన్నామాటమి.. ఉన్నమాటనే..

# నకిలీ పేర్లతో అక్రమ వసూళ్లకు.. సంకెళ్లు

(మొదటి పేజి తరువాయి)

చంద్రబాబు నాయుడు శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ 18వ తేదీ రాత్రి 11 సమయంలో నన్నూరు గ్రామంలోని రాగ మయూరి కాలనీకి చెందిన బేస్త గంగాధర్ సన్నాఫ్ శ్రీనివాసులు, అతని దగ్గర పని చేస్తున్న పింజరి పెద్ద దర్గయ్యలు వారి ఇంటిలో ఉండగా డిఎల్ 8సిఏ బి3169 నెంబర్ గల ఫార్చునర్ కారుకు ఎన్సీఐసీ ఫౌండేషన్ నేషనల్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ కమిషన్ అనే బోర్డు తగిలించుకొని ఐదుగురు వ్యక్తులు వచ్చి గంగాధర్ ఇంటి తలుపుతట్టి అందులో ఒక వ్యక్తి జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఇండియా నేషనల్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ కమిషన్ సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ అని బెదిరిస్తూ మీరు బియ్యం వ్యాపారం చేస్తున్నారు మిమ్మల్ని అరెస్ట్ చేస్తున్నాము విడిచి పెట్టాలంటే రెండు లక్షల 50 వేల రూపాయలు ఇస్తే విడిచిపెడతామని బెదిరించారని పదివేల రూపాయలు బెదిరించి తీసుకున్నదే కాక కర్నూల్ డిఎస్పి కి ఫోన్ చేస్తున్నామని చెప్పి రెండు లక్షల 50 వేల రూపాయలు ఇవ్వాలని బేరం ఆడుతుండగా పోలీసులు అక్కడికి చేరుకోవడంతో ఐదుగురు వారు తెచ్చుకున్న ఫార్చునర్ కారును విడిచిపెట్టి పారిపోయారని ఈ సంఘటనపై గంగాధర్ ఓర్వకల్లు పోలీస్ స్టేషన్లో ఎస్సై సునీల్ కుమార్ కు ఫిర్యాదు చేయగా వారి ఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్ 178 /224యూ /205,319(2),336(2),341(1),339,308(5),ఆర్ /డబ్ల్యూ3(5) బి.ఎన్.ఎస్ కేసు నమోదు చేసి కర్నూల్ ఎస్.డి.పి.ఓ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రబాబు నాయుడు,పోలీస్ బృందాలు ఏర్పాటు చేసి ఫిర్యాదు చెప్పిన ఆనవాళ్లమేరకు రాబడిన ఖచ్చితమైన సమాచారంతో ఓర్వకల్ మండల పరిధిలోని విషనాపురం గ్రామంలో కర్నూలు నంద్యాల సర్వీస్ రోడ్డు పక్కన సెఫి కూలింగ్ టీ స్టాల్ లో పంచాయతీలసమక్షంలో కేసుకు సంబంధించిన ముద్దాయిలు ప్రకాశం జిల్లా రాచర్ల గ్రామం మండలంకు చెందిన పాలికేటి మధుసూదన్ సన్నాఫ్ వెంకటేశ్వర్లు, గిద్దలూరు మండలం తాళ్లపల్లె గ్రామానికి చెందిన శీలం అంకిరెడ్డి ఫ్ చిన్నపరెడ్డి, నంద్యాల జిల్లా పాణ్యం మండలం మద్దూరు గ్రామానికి చెందిన పరదేశి రవికుమార్ సన్నాఫ్ రత్న స్వామి, నంద్యాల జిల్లా నంద్యాల టౌన్ శ్రీనివాస సెంటర్కు చెందిన కొరతాల మహేష్ సన్నాఫ్ వెంకటసుబ్బయ్య, కర్నూలు జిల్లా ఓర్వకల్ మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన ఆవుల మధు సన్నాఫ్ ఆవుల పుల్లయ్య,లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి కారు ఏడు సెల్ ఫోన్లు ప్రెస్ ఐడీ కార్డులు 10000 నగదును స్వాధీనం చేసుకొని అరెస్టు చేయడమైనదని తెలిపారు. పోలీస్ సిబ్బందిని డి.ఎస్.పి అభినందించారు.



# వాక్ ఫర్ ఫ్రీడమ్ నిశ్శబ్ద నడకపై అవగాహన

## – మదర్‌సొసైటీ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణాపై ర్యాలీ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో అంతర్జాతీయ ఎన్‌జీఓ ఆస్ట్రేలియా ఏ21, ది మూమెంట్ ఇండియా ముంబై సహాయ సహకారాలతో గ్రామ జ్యోతి సొసైటీ మదనపల్లి వారి సౌజన్యంతో దేశస్థాయిలో జరుగుతున్న మానవ అక్రమ రవాణాపై నిశ్శబ్ద ర్యాలీని మదర్‌సొసైటీ వ్యవస్థాపకులు రామారావు మేడిద రామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్ స్పెక్టర్ ఆఫ్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సీఐ నాగభూషణం పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా లేని సమాజాన్ని అందరమూ చూడాలనుకుంటున్నామని అందరికి అవగాహన కల్పిస్తూ అలా జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత వహిస్తారని ఉమెన్ ట్రాఫికింగ్‌కు గురైన వారు హెల్ప్‌లైన్ నెంబర్లు తెలియజేస్తూ 1098 181 ప్రజలు అప్రమత్తంగా ఉండి తనను తాను రక్షించుకోవాలని ప్రతి విషయంలో అవగాహన కలిగి ఉండాలని ఈ నిశ్శబ్ద నడక ద్వారా తెలియస్తున్నట్లు తెలిపారు. అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ జనార్ధన్‌రెడ్డి, రైల్వే కానిస్టేబుల్ నాగరాజు, జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాసులు, వరల్డ్ విజన్ ప్రాజెక్టు అధికారి తిరుపతి, నాగేశ్వరరావులు మాట్లాడుతూ ఇది స్వాతంత్ర్యం కోసం మేము నడిచే నడక న్యాయం, మానవ గౌరవం కోసం నడిచే నడక ఆశా, పపురుద్ధరణ కోసం నడిచే నడక ప్రతి అడుగులో బానిసత్వాన్ని నిర్మూలిద్దాం...బానిసత్వం లేని ప్రపంచం సాధ్యమే మానవ అక్రమ రవాణా జీవితాలు నాశనం చేస్తున్న స్వేచ్ఛకు అంతిమ



స్లోగన్స్ కరపత్రాలను విడుదల చేస్తున్న మదర్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు రామారావు, తదితరులు

గెలుపు ఉంటుందన్నారు. ప్రతి ఒక్క అడుగులో మేము మరిన్ని ప్రాణాలు పునరుద్ధరించడానికి చూస్తామన్నారు. 21శతాబ్దంలో కూడా బానిసత్వం ఇంకా ఉంది కాని వ్యక్తులు వస్తువులుగా కొనబడుతున్నారన్నారు విక్రయించబడుతున్నారు. ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ 2024 ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 49.6 మిలియన్ల మంది ప్రజల అవయవాల దోపిడి లైంగిక శ్రమ బలవంతపు వివాహాలు, వివిధ రకాల ఆధునిక బానిసత్వంలో చిక్కుకుని ఉన్నారన్నారు. బాలికలు ప్రధానంగా లైంగిక దోపిడీ చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో స్లోగన్స్‌లో కూడిన పోస్టర్లను ఆవిష్కరించారు. స్థానికంగా ఉన్న మదర్ సొసైటీలో వాక్ ఫర్ ఫ్రీడమ్ అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో సుబ్రమణ్యం, మద్దిలేటి మహిళా పోలీస్ స్టేషన్ పోలీసులు, మదర్ సొసైటీ సిబ్బంది, హైస్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

## – ఆర్మీ నియామక అధికారి కల్నల్ పునీత్‌కుమార్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** అగ్రి వీర్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో అభ్యర్థులు దళారులను నమ్మి మోసపోవద్దని ఆర్మీ నియామక అధికారి కల్నల్ పునీత్‌కుమార్ అన్నారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ ఆఫీస్ అసిస్టెంట్, స్టోర్ కీపర్ టెక్నికల్ నియామకాలకు సంబంధించి నవంబర్ 10వతేదీ నుంచి 15వతేదీ వరకు రిక్రూట్‌మెంట్ ప్రకియ కడప డీఎస్‌ఏ స్టేడియంలో జరుగుతుందన్నారు. అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించడానికి సహాయం చేస్తామని వచ్చే మోసగాళ్ల నుంచి దరఖాస్తుదారులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కష్టపడిన వారికి మెరిట్ ప్రకారం ఎంపిక జరుగుతుందని, మధ్య దళారులు, ఏజెంట్లను నమ్మవద్దని సూచించారు.

# మద్యం దుకాణాన్ని వేరే చోటకు మార్చాలి

## – దళిత హక్కుల పోరాట సమితి



ఎక్సైజ్ సిఐకు వినతిపత్రం సమర్పిస్తున్న డిహెచ్‌పిఎస్ నాయకులు

**ఆదోని, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని తిమ్మారెడ్డి బస్టాండు ప్రాంతంలో ఏర్పాటు చేసిన న్యూచరణ్ వైన్స్‌ను వేరే చోటకు మార్చాలని దళిత హక్కుల పోరాట సమితి నాయకులు భాస్కర్, విజయ్, రమేష్‌లు పేర్కొన్నారు. శనివారం వారు మాట్లాడుతూ, మహిళలు, నిరుపేదలు ఉన్న చోట మద్యం దుకాణం నడపరాదన్నారు. మహిళలు ప్రతి రోజు జిన్నింగ్ ప్రెస్సింగ్ ఫ్యాక్టరీలు, మార్కెట్‌యార్డు వెళ్తూంటారని, రాత్రుళ్లు పనుల నుండి వచ్చే మహిళలను వేధించిన సంఘటనలు గతంలో చోటు చేసుకున్నాయన్నారు. మహిళలపై అత్యాచారాలకు ఒడిగట్టే అవకాశం ఉందన్నారు. మద్యం దుకాణాన్ని వేరే చోటకు మార్చాలంటూ ఎక్సైజ్ సిఐకి వారు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ నాయకులు గిరి, రాము, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



క్రీడా దుస్తులు పంపిణీ చేసిన దృశ్యం

# జిల్లా క్రీడాకారులు రాణించాలి

## న్యాయవాది శ్రీధర్‌రెడ్డి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయి షూటింగ్‌బాల్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు రాణించాలని న్యాయవాది శ్రీధర్‌రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన క్రీడా దుస్తులపంపిణీ కార్యక్రమానికి న్యాయవాది శ్రీధర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రమశిక్షణతో పోటీల్లో పాల్గొని స్నేహభావాన్ని పెంపొందించుకొని విజేతలుగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్ బాల్ సంఘం జిల్లా కార్యదర్శి రుద్రరెడ్డి, రాష్ట్ర యోగ సంఘం కార్యదర్శి ఎం.అవినాష్‌శెట్టి, కర్నూలు షూటింగ్‌బాల్ సంఘం కార్యదర్శి బి.ఈశ్వర్‌నాయుడు, డీఎస్సీ సిబ్బంది ఇర్ఫాన్, శేషఫణి, వ్యాయామ ఉపాధ్యాయులు మాధవి, మనోహర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# సిసి రహదారులతో గ్రామాలు అభివృద్ధి



గుమ్మడాపురంలో భూమి పూజ చేస్తున్న అధికారులు, నాయకులు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం గ్రామాల్లో ఉన్న సిసి రహదారుల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడంతో గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని ఎంపీడీవో మేరి తెలిపారు. శనివారం మండలంలోని పెద్దగుమ్మడాపురం గ్రామంలో సిసి రహదారుల నిర్మాణానికి గ్రామ సర్పంచ్ విజయకుమార్, మండల కన్వీనర్ నారపురెడ్డి, శివారెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజను నిర్వహించారు. ఎర్రమఠం గ్రామంలో సిసి రహదారుల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ నారపురెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హాయాంలో గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలకు రహదారుల నిర్మాణాలకు ప్రత్యేక నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ రహదారి పనులను వెంటనే పూర్తి చేయాలని ఎంపీడీవో మేరి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటరెడ్డి, బుచ్చిరెడ్డి, మల్లయ్య, రాము, సుబ్బరాయుడు, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రైం స్పాట్

## సీనియర్ టిడిపి నాయకుడు మృతి

**చాగలమర్రి, మేజర్‌న్యూస్ :** మండలంలోని తోడేండ్లపల్లె గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు చల్లా జార్జ్ (70) గుండె పోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టిడిపి మండల కన్వీనర్ లాయర్ నరసింహా రెడ్డి శనివారం గ్రామానికి చేరుకోని ఆయన మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో టిడిపి నాయకులు బ్రహ్మానందరెడ్డి, హుసేన్‌రెడ్డి, వెంకటరమణ, సంజీవరెడ్డి, శ్రీను, శేఖర్‌రెడ్డి, ఓబులపతి, జీవన్, సౌడన్న తదితరులు ఉన్నారు.



మృతి చెందిన చల్లా జార్జ్ (ఫైల్)

## పిడుగుపాటుకు మహిళ మృతి



**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని అనుగొండ గ్రామంలో శనివారం పిడుగుపడి బోయ మంజుల(35) మృతి చెందింది. రోజు వ్యవసాయ కూలికి వెళ్లి పనిచేసి మంజుల కుటుంబం సాగేది. రోజు మాదిరిగానే ఉదయం కూలి పనికి వెళ్లిన మంజుల సాయంత్రం పనులు ముగించుకొని సాటి కూలీలతో ఇంటికి వస్తుండగా వర్షం కురువడం ప్రారంభమైంది. ఆకస్మాత్‌గా ఆకాశం నుండి ఉరుములు, మెరుపులతో పిడుగుపడడంతో బోయ మంజుల అక్కడికక్కడే కుప్పకూలిపోయింది. పెద్ద బాలు, మహేశ్వరీ లు పిడుగుపాటుకు గాయలపాలయ్యారు. సాటికూలీలు పిడుగు పాటుకు మంజుల మృతి చెందిందని తెలుసుకొని భర్త చిన్న బాలుకు సమాచారం అందించారు. మంజుల మరనించిన విషయం తెలుసుకున్న బంధువుల రోదనలు మిన్నంటాయి. మృతురాలికి ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు వున్నారు.

## మద్యం విక్రేత అరెస్ట్

**కొలిమిగుండ్ల, మేజర్‌న్యూస్ః** కొలిమిగుండ్ల మండలంలోని బెలుం గుహల వద్ద సూర్యనారాయణ రెడ్డి హోటల్ వెనకాల బెలుం గ్రామానికి చెందిన కోట సూర్యనారాయణ రెడ్డి మద్యం అమ్ముతుండగా పట్టుకొని అతని వద్ద ఉన్న 20 మ్యాన్షన్ హౌస్ బ్రాంది క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకొని అతనిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు కొలిమిగుండ్ల సి.ఐ రమేష్ బాబు తెలిపారు. అలాగే కొలిమిగుండ్ల మండలంలోని పెట్నికోట గ్రామంలో రామాలయం దగ్గర బహిరంగ ప్రదేశంలో ఆరుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా పట్టుకొని వారి వద్ద ఉన్న రూ.4140 రూపాయలు స్వాధీనం చేసుకొని వారిని అరెస్ట్ చేసి కేసు న మోదు చేసినట్లు కొలిమిగుండ్ల సి.ఐ రమేష్ బాబు తెలిపారు.

## నాలుగు ఇళ్లకు దొంగలు కన్నం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** నాలుగు ఇళ్లకు దొంగలు కన్నం వేసిన సంఘటన మండల పరిధిలోని కాల్వ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కాల్వ గ్రామంలో ఒకే వీధికి చెందిన షేక్ మహబూబ్, మంగలి వెంకటసుబ్బమ్మ, నూర్ అహ్మద్ జాకీర్ హుస్సేన్ లు వారి ఇళ్లకు తాళాలు వేసి ఊరికి వెళ్ళామని శనివారం ఉదయం ఇంటి పక్కల వారు చూసి సమాచారం అందించగా వచ్చి చూసేసరికి షేక్ మహబూబ్ బాషా ఇంట్లో తన కూతురి పెళ్లి కోసం దాచుకున్న 3 లక్షల నగదు తో పాటు ఆరు తులాల బంగారు ఆభరణాలు పోయాయని, మంగలి వెంకటసుబ్బమ్మ ఇంట్లో 40 వేల నగదు తో పాటు బంగారు కమ్మలు జిమ్కీలు, నూర్ అహ్మద్ ఇంట్లో ఒక తులం బంగారం, జాకీర్ హుస్సేన్ ఇంట్లో 700 రూపాయల నగదు పోయినట్లు శనివారం ఫిర్యాదు ఇచ్చారని వారి ఫిర్యాదు మేరకు పరిసర ప్రాంతాలను పరిశీలించి ఫింగర్ ప్రింట్స్ దొంగతనం జరిగిన వివరాలను సేకరిస్తున్నామని ఎస్ఐ తెలిపారు. అదే వీధికి చెందిన వ్యక్తి తన ఇంటిముందు ఉంచిన ద్విచక్ర వాహనం అపహరణకు గురికావడంతో ఆ కాలనీ వారంతా భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ దొంగతనాలను త్వరగా ఛేదించాలని ప్రజలు కోరుకుంటున్నారు.







సూర్య

ఆదివారం | 20 అక్టోబర్ 2024

## తప్పుడు ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి


మాట్లాడుతున్న సర్పంచ్ జయన్న

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** విష్ణువర్ధన్‌రెడ్డిపై తప్పుడు ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తాండ్రపాడు సర్పంచ్ జయన్న అన్నారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. కోడుమూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకుల మధ్య మద్యం షాపుల వివాదం కొనసాగుతుందన్నారు. మద్యం షాపు బంద్‌ను ఎటువంటి సంబంధం లేని విష్ణువర్ధన్‌రెడ్డిపై పలువురు అసత్య ప్రచారం చేశారన్నారు. విష్ణువర్ధన్‌రెడ్డి నియోజకవర్గంలో బలపడుతుండటంతో ఓర్వలేకనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారన్నారు. విష్ణువర్ధన్‌రెడ్డిపై విమర్శలు చేసిన వారిపై అధిష్టానం చర్యలు తీసుకోవాలని కోరారు.

## సభ్యత్వ నమోదును విజయవంతం చేద్దాం


పాలకవీటి విజయకుమార్

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రటరీ పాలకవీటి విజయకుమార్ అన్నారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఈనెల 26 నుంచి టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. సభ్యత్వ రుసుం రూ.100లు ఉంటుందన్నారు. శాశ్వత సభ్యత్వ రుసుం తీసుకున్న కార్యకర్తలకు రూ.5లక్షల వరకు ఇన్సూరెన్స్ ఉంటుందన్నారు. కావునా ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం


మాట్లాడుతున్న రీసోర్స్‌పర్సన్

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని మండల రీసోర్స్ పర్సన్ గోవర్ధన్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ రంగస్వామి అన్నారు. కర్నూలు రూరల్ మండల పరిధిలోని ఉపసర్పంచులకు, వార్డుమెంబర్లకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన మాని టాయిలెట్లను నిర్మించుకోవాలన్నారు. పంచాయతీ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఘునాథ్, ఈవోఆర్డీ అనురాధ, సీనియర్ అసిస్టెంట్ రామక్రిష్ణ, జూనియర్ అసిస్టెంట్ వినోద్, ఆయా గ్రామాల ఉపసర్పంచులు, వార్డుంబర్లు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే టీడీపీ లక్ష్యం


భూమిపూజ చేస్తున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** గ్రామాల అభివృద్ధే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని మాజీ సర్పంచ్, తెలుగు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మనోహర్ చౌదరి అన్నారు. రాతన గ్రామంలో శనివారం సిమెంట్ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ సహకారంతో తమ గ్రామంలో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శ్యామ్‌సుందర్,ప ంచాయతీ కార్యదర్శి, వీఆర్వో నాగేంద్ర, జూనియర్ అసిస్టెంట్ ప్రదీప్, ఎఫ్ఏ శ్రీనివాసులు,పార్టీ నాయకులు క్రిష్ణమూర్తి చౌదరి, జయసింహ, తిరుపాల్‌నాయుడు, వెంకటరమణచౌదరి, శ్రీనివాసగౌడ్, ప్రతాప్‌యాదవ్, పెండేకల్లు చాంద్‌బాష, ఈరన్నస్వామి, జయసింహ, కాలయాచారి, మారెన్న, మైరాముడు, కొత్తూరు కోటేశ్వరుడు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించండి


వాహన దారులకు సూచనలు ఇస్తున్న సిఐ శ్రీనివాస నాయక్

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** వాహన దారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని ఆలూరు సిఐ శ్రీనివాస నాయక్ తెలిపారు. శనివారం ఆలూరు పట్టణంలో బైక్ ,ఆటో, ఇతర వాహనాల డ్రైవర్ లకు వారు సైబర్ నేరాలు రోడ్డు పై వాహనం వెళ్ళేటప్పుడు తీసుకివాల్సిన సేఫ్టీ ప్రమాణాలపై వారికి వివరించారు. బైక్ వాహనదారులు హెల్మెట్ ఖచ్చితంగా ధరించాలని అన్నారు.అలాగే డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి అని చిన్న పిల్లలకు బైక్ ఇతర వాహనాలు ఇస్తే తల్లిదండ్రులు పై కేసు నమోదు చేస్తామని అన్నారు.కార్యక్రమంలో ఏఎస్సై చంద్ర శేఖర్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నిందితుడిని కఠినంగా శిక్షించాలి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** అశ్విని అనే విద్యార్థినిపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడు సన్నీని తక్షణమే అరెస్టు చేయాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నందివిజయలక్ష్మి డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని ఐక్యవేదిక కార్యాలయంలో ఆమె మాట్లాడారు. ఇంటర్ విద్యార్థిని అశ్వినిపై జరిగిన అత్యాచార హత్యసంఘటన బాధకరమన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను, హింసను అరికట్టే చర్యల్లో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. నిందితుడిని అరెస్టు చేసి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి: జిల్లా ఎస్పీ



మాట్లాడుతున్న ఎస్పీ

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని, ర్యాగింగ్ అంటే విద్యార్థి స్వీయ గౌరవాన్ని దెబ్బతీయడమని కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలవెంకటశేషాద్రి అన్నారు. శనివారం నగరంలోని మెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ చిట్టినరసమ్మ అధ్యక్షతన ర్యాగింగ్ వ్యతిరేక అవగాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ర్యాగింగ్ ఓ చెడు సంస్కృతి అన్నారు. ర్యాగింగ్ మంచి పద్ధతి కాదన్నారు. సీనియర్లు జూనియర్లకు మార్గదర్శకంగా ఉండాలన్నారు. విద్యార్థులను వేధిస్తే ర్యాగింగ్ చట్టం వేసే శిక్షల వల్ల భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు. ర్యాగింగ్‌ను అందరూ ఎదుర్కొవాలన్నారు. ర్యాగింగ్ జరిగే నిర్భయంగా తమకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ సి.ప్రభాకర్‌రెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ హరిచరణ్, డాక్టర్లు రేణుక, సాయిసుధీర్, విజయ ఆనందబాబు, నాగేశ్వరరావు, మాధవిశ్యామల పాల్గొన్నారు.

### మొలగవల్లి బిసి కాలనీలో

## డ్రైనేజీ పనులకు శ్రీకారం

### ఐదు లక్షలతో ముస్లిం కాలనీ నుండి డ్రైనేజీ నిర్మాణం


డ్రైనేజీ పనులను చేపడుతున్న సర్పంచ్ మోహన్‌రాజ్

**ఆలూరు, మేజర్‌న్యూస్:** ఆలూరు మండలంలోని మొలగవల్లి గ్రామంలో 5వ వార్డు నందు ముస్లిం కాలనీ నుండి బిసి కాలనీ వరకు ఐదు లక్షలతో డ్రైనేజీ పనులు చేపడుతున్నట్లు సర్పంచ్ మోహన్ రాజ్,ఎంపిటిసి పటేల్ యాదవ్,మండల కన్వీనర్ అశోక్ యాదవ్ ,వార్డు మెంబర్ ఉసేన్ లు తెలిపారు.శనివారం మొలగవల్లి గ్రామంలో ముస్లిం కాలనీ నుండి బిసి కాలనీలో హాత్తి బెలగల్ రోడ్డు వాటర్ ట్యాంక్ వరకు డ్రైనేజీ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు.పనులను వారు దగ్గరుండి పర్యవేక్షించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ విద్యాకమిటి చైర్మన్‌లు యంకన్న, నాగరాజు, బసన్న,రఘు పాల్గొన్నారు.

### మానవులందరికీ

## భగవద్గీత పుస్తక ప్రసాదం


మాట్లాడుతున్న మల్లు వెంకటరెడ్డి

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** మానవులందరికీ భగవద్గీత పుస్తక ప్రసాదమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉచితంగా అందిసుతన్న భగవద్గీత పుస్తక ప్రసాదం ప్రతి విద్యార్థికి అందేలా పాఠశాల, కళాశాలల యాజమాన్యాలు,ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి విద్యార్థికి ఉచితంగా భగవద్గీత అందించడానికి మన జిల్లాకు 2లక్షల పుస్తకాలు వచ్చినట్లు తెలిపారు. ఈ 30పేజీల పుస్తకంలో జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే ఎదురయ్యే సవాళ్లను ఎలా అధిగమించాలో తెలుపుతుందన్నారు. మరిన్ని వివరాలకు 9059802265, 9441008677 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## కూటమి ప్రభుత్వంతో గ్రామాలలో అభివృద్ధికి పునాదులు



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వంతో గ్రామాల్లో అభివృద్ధికి పునాదులు పడుతున్నా యి అని ఎంపీడీవో శ్రీనివాసులు, టిడిపి నాయకులు విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని నన్నూరు పూడిచేర్ల కేతవరం గ్రామాలలో పల్లె పండుగ వారోత్సవాల సందర్భంగా నన్నూరు గ్రామంలో ఎంపీడీవో ఎంపీపీ తిప్పన్న, సర్పంచ్ బ్రహ్మయ్య, టీడీపీ నాయకులు విశ్వేశ్వర్ రెడ్డి విజయుడు ఖాజామియ్య, సర్కార్ అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. పూడిచేర్ల గ్రామంలో టిడిపి నాయకులు, శివుడు, సూరరాజన్న, అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. కేతవరం గ్రామంలో గ్రామ సర్పంచ్ గోవర్ధన్ టిడిపి నాయకులు అధికారులతో కలిసి భూమి పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందని ఇంకా సమస్యలు ఏమన్నా ఉంటే గుర్తించి తిరుమలలో చేసి అధికారులకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి సుబ్బరాయుడు, ఏఎ ఓ కుమార్‌సాయినాథ్, పి ఆర్ఎఈ సురేంద్రనాథ్‌రెడ్డి, టీడీపీ నాయకులు శంసుద్దీన్, శ్రీరాములు అయ్యన్న, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై విద్యార్థులకు అవగాహన తప్పనిసరి

### ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రాహుల్ అంబేద్కర్


ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రాహుల్ అంబేద్కర్‌ను సత్కరించిన ఉపాధ్యాయ బృందం

**డోన్, మేజర్‌న్యూస్:** ప్రస్తుతం సమాజానికి అనుగుణంగా ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన తప్పనిసరిగా ఉండాలని, సమాజానికి విరుద్ధంగా చేసే వాటికి ఎటువంటి శిక్షలు ఉంటాయో తెలుస్తాయని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రాహుల్ అంబేద్కర్ అన్నారు. శనివారం పట్టణంలోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు హెచ్ఎం పద్మావతమ్మ అధ్యక్షతన డోన్ మండల సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రాహుల్ అంబేద్కర్ ముఖ్య అతిధిగా హజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు న్యాయం కోసం కృషి చేయాలని, చట్టాలపై అవగాహన చేసుకోవాలని, నేటి బాలలే రేపటి పౌరులు కావున ఏది మంచిదో, ఏది చెడ్డదో గుర్తించి సమాజంలో జీవించాలన్నారు. అనవసరంగా ఇతరులతో కొట్లాటలు, గొడవలు, దూషించడం, పెద్దలతో సత్ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. ఈ సమాజం చదువుకున్న వారికి మంచి గౌరవం ఇస్తుందని, అందువలన విద్యార్థులు శ్రద్ధగా చదివి భవిష్యత్తు కోసం కృషి చేయాలని సూచించారు. అనంతరం జడ్జిని పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువ, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సిఐ ఇంతియాజ్‌భాష, న్యాయవాది నరసింహులు, సీనియర్ ఉపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి, వెంకటరమణ, బాబు, సీనియర్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, లక్ష్మయ్య, వెంకటలక్ష్మి, రాధ, మద్దిలేటి, సుబ్బరాయుడు, సురేష్, శ్రీనివాసులు, సుభాన్, శివన్న, జయసుబ్బరాయుడు, ఆదినారాయణ, సంజీవరెడ్డి, రమేష్, దేవేంద్రప్ప, భానుప్రకాష్‌రెడ్డి, భారతి, మహేష్, అల్లిపీరా, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు తీర్చడానికే పల్లె పండుగ

నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ : నంద్యాల మండలం మిట్నాల, గుంతనాల గ్రామంలో జరిగిన పల్లెపండుగలో అధికారులు, కూటమి నేతలతో కలిసి నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా మిట్నాల గ్రామంలో రూ. 12లక్షల ఉపాధి హామీ నిధులతో గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. అనంతరం గుంతనాల గ్రామంలో రూ. 12లక్షల ఉపాధి నిధులతో గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజలు చేశారు. గ్రామ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో పల్లె పండుగ కార్యక్రమం ఎంతో ఘనంగా జరుగుతుందని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశాలతో అభివృద్ధి పనులు జరుగుతున్నా యన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల్లోనే రూ.4,500కోట్లతో అభివృద్ధి పనులు


మిట్నాల, గుంతనాల గ్రామాల్లో పల్లెపండుగలో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్

చేపట్టామని రాష్ట్ర వ్యాప్తంగా 3వేల కిలో మీటర్ల సిమెంట్ రహదారులు ప్రారంభించామని జగన్‌రెడ్డి ఎందుకు చేయలేక పోయారని ప్రశ్నించారు. ఉద్యానవన రైతుల కోసం 65వేల ఎకరాల్లో పండ్ల తోటలు సాగుచేసి హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేలా ముందుకు తీసుకుని వెళ్తున్నామన్నారు. దీనివల్ల రైతులకు అధికంగా మేలు జరుగుతుందన్నారు. జగన్ ప్రభుత్వంలో అవినీతి, దోపిడీయే యజ్ఞంగా పనిచేశారని రూ. 14లక్షల కోట్ల అప్పులు ప్రజల నెత్తిన పెట్టాదన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ, ఈఓఆర్డీ ఏఈ శంకర్, మండల కన్వీనర్ మునగాల విశ్వనాథ్‌రెడ్డి, మిట్నాల గ్రామ టీడీపీ నాయకులు, టీడీపీ జిల్లా లీగల్‌సెల్ అధ్యక్షులు శీలం రాజేశ్వర్‌రెడ్డి, శీలం నాగసుబ్బారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, రవిచౌదరి, ప్రదీప్‌రెడ్డి, కేదార్‌రెడ్డి, బాలసుబ్బారెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, గుంతనాల గ్రామ టీడీపీ నాయకులురామసుబ్బయ్య, నాగేశ్వరరావు, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వాస్తవ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



పాణ్యం, మేజర్ న్యూస్ : ఇంజనీరింగ్ విద్యార్థులు వాస్తవ జీవనంలో జరిగే సమస్యల పరిష్కారం పై అధ్యయనం చేయాలని ప్రముఖ పరిశ్రమల నిపుణులు పేర్కొన్నారు. ఆర్ జి ఎం ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న రెండు రోజుల కోడ్ క్వెస్ట్ 24 హాక్ తాన్ సాంకేతిక సదస్సు శనివారం ముగిసింది. సిఎస్ఈ డేటా సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బెంగళూరుకు చెందిన సాఫ్ట్ క్లౌడ్, వెల్స్ ఫార్గో, సుప్రస్ట్రీయా ఇండియా, రెడీ కా సిస్టమ్స్, రాక్ స్టార్ గేమ్స్, చెన్నై కు చెందిన ఫోర్డ్ మోటార్స్ కంపెనీ హైదరాబాద్ కు చెందిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ కంపెనీలకు చెందిన సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు రోజుల సదస్సులో విద్యార్థులకు ఇచ్చిన ప్రాజెక్టుల్లో ఎంతో ప్రతిభ కనబరిచారు అన్నారు. మన చుట్టూ ఉండే పలు సమస్యలను గుర్తించడంలో విద్యార్థులు ఎంతో నైపుణ్యం సాధించారన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల సమస్యలు ఉన్నత స్థాయికి ఎదిగిన వారి అభిప్రాయాలు సేకరించడం ఎంతో అర్హనీయమన్నారు. వైద్య ఆరోగ్య సామాజిక వ్యవసాయ సమస్యల పరిష్కారానికి ఎంచుకున్న విధానాలు ఎంతో ఆలోచింపజేశాయన్నారు. ముఖ్యంగా విద్యార్థులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రాజెక్టులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బృందాలకు యాపిల్ మ్యాక్ బుక్, హెచ్ పి విక్టర్స్, ఏసర్ ఆస్పైర్ లను బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల నిపుణులు హర్ష ప్రసాద్, సుధాకర్, కిషోర్ కుమార్, వెంకట సాయినాథ్, కార్తీక్, రోషన్ జమీర్, డీన్ రామిరెడ్డి, హెచ్ ఓ డి డాక్టర్ సుబ్బారెడ్డి భాస్కరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# రేమడూర్‌లో రెవెన్యూ సదస్సు



కల్లూరు మేజర్ న్యూస్: కల్లూరు మండలం,రేమడూరులో శనివారం కల్లూరు తహసీల్దార్ కె. ఆంజనేయులు ఆధ్వర్యంలో భూ రీసర్వే సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కె.ఆంజనేయులు మాట్లాడుతూ ఈ సభలో మొత్తం 45 దరఖాస్తులు వచ్చాయని,ఇందులో విస్తరణలో తేడాలు : 29,ఉమ్మడి ల్యాండ్ పార్సిల్ : 07,వెబ్ ల్యాండ్ లో సవరణ : 11 వంటి సమస్యలు తమ దృష్టికి వచ్చాయని అన్నారు.ఈ సమస్యల పట్ల విచారణ జరిపించి,నిర్ణయించిన సమయానికి పరిష్కారం చేస్తామని తహసీల్దార్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నగరపాలకకు పన్నులు చెల్లించండి

**ఆదివారం సైతం పన్ను వసూలు కేంద్రాలు తెరిచే ఉంటాయి**

**అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ వెల్లడి**




కర్నూలు, మేజర్‌న్యూస్ : నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన వివిధ రకాల పన్నులు వెంటనే చెల్లించాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ కోరారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. నగరాభివృద్ధికి పన్నులు ఎంతో కీలకమని, కాబట్టి ప్రజలు దీనిని గ్రహించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సెలవు రోజైన ఆదివారం సైతం నగరపాలక కార్యాలయంలో పన్ను వసూలు కేంద్రాలు తెరిచే ఉంటాయని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరన్నారు. తమ ఆస్తి, నీటి పన్నులు, బకాయిలు చెల్లించి, నగరాభివృద్ధికి తోడ్పాటు అందించగలరని ప్రజలను అదనపు కమిషనర్ కోరారు.



**మహిళలను ఆర్థిక అక్షరాసులుగా తీర్చిదిద్దడమే**

# ప్రభుత్వ లక్ష్యం

ఓర్వకల్లు మేజర్ న్యూస్ : చదువు రాని మహిళలను ఆర్థిక అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీఓ శ్రీనివాసులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య భవనంలో వయోజన విద్య, ఉల్లాస్ అండర్స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ కార్యక్రమం ఏపీఎం వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు ఎంఈఓ ఓంకార్ యాదవ్ అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్వైజర్ శ్రీనివాసులు పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ 15 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వరకు ఉన్న మహిళ నిరక్షరాస్యులను గుర్తించి సచివాలయం సిబ్బంది, చదువుకున్న మహిళలను ఎంపిక చేసి వారి ద్వారా అక్షరాసులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం చేయాలని బాధితుల ధర్నా

కర్నూలు సిటీ, మేజర్‌న్యూస్: ప్లాట్ కొనుగోలు విషయంలో తమకు అన్యాయం జరిగిందని బాధితులు శనివారం కర్నూలు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కర్నూలుకు చెందిన మల్లెల రామ్మోహన్‌రావు, శేషయ్యాచారి, పుల్లయ్య, విజయలక్ష్మిలు 2011లో కొత్తూరు వసంతకుమారి అనే మహిళకు ప్లాట్ రిజిస్ట్రేషన్ కోసం రూ.50లక్షలు చెల్లించామని తెలిపారు. ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయనందుకు తమ డబ్బులు తిరిగి చెలిచాలని కోరినా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై కోర్టుకు వెళ్లి వసంతకుమారిపై డిక్రిని పొందామని తెలిపారు. తమ డబ్బు తిరిగి చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.


ధర్నా నిర్వహిస్తున్న బాధితులు

# భగవద్గీతను చదివి ఆచరించాలి


మాట్లాడుతున్న బాలునాయక్

కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి: భగవద్గీతను చదివి ఆచరించాలని కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ బాలునాయక్ అన్నారు. శనివారం నగరంలోని ఎన్ఆర్‌పేట సంకల్‌భాగ్ లోని భాష్యం పాఠశాలలో ప్రిన్సిపాల్ శ్రావణ్కుమార్ ఆధ్వర్యంలో రోజా మహిళా ఐక్య సంఘం అధ్యక్షురాలు మీసాల సుమలత ఏర్పాటు చేసిన భగవద్గీత గ్రంధాల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా బాలునాయక్ మాట్లాడుతూ కార్మికులు తమ పిల్లల్లో అక్షర జ్ఞానం పెంపొంది చాలన్నారు. హిందూ ధర్మాన్ని యుగయుగాలుగా ఊపిరిల్లుడుతున్న సారధి భగవద్గీత అని, ప్రతి ఒక్కరూ తమ సవాళ్లన ఎదుర్కొనేందుకు భగవద్గీత తోడ్పాటు ఎంతో అవసరమన్నారు. ఈ మహాగ్రంధాన్ని జాతీయ పవిత్ర గ్రంధంగా ప్రకటించడంలో తప్పు లేదన్నారు.

# విద్యార్థి దశ నుండే మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలి

**సబ్ ఇన్స్పెక్టర్ కె.మమత**

డోన్, మేజర్‌న్యూస్ : విద్యార్థి దశ నుండే మంచి క్రమశిక్షణ అలవరచుకోవాలని, చెడు సావాసాలను వీడి భవిష్యత్తును బంగారు మయం చేసుకోవాలని అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండి మీపై ప్రాణాలు ఉంచిన తల్లిదండ్రులకు సమాజంలో మంచి గుర్తింపు తీసుకురావాలని డోన్ సబ్ ఇన్స్పెక్టర్ కె.మమత అన్నారు. నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్‌సింగ్‌రాణా ఆదేశాల మేరకు శనివారం అర్బన్ పోలీసుస్టేషన్ పరిధిలో గల ఏపి మోడల్ స్కూల్ నందు 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై కె.మమత మాట్లాడుతూ డ్రగ్స్, మహిళలపై జరిగే అఘాయిత్యాలు, బాలికల సంరక్షణ చట్టం, సైబర్ క్రైమ్, రహదారి భద్రత నియమాలు, ఆత్మహత్య ఆలోచనల నివారణ, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, లోన్ యాప్ మోసాలు వంటి వాటిపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలు, ఆడపిల్లలు ఏదైనా ఆపదలో ఉంటే 100, 112కి ఫోన్ చేసి పోలీస రక్షణ పొందాలని,


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై కె.మమత

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఒక్కసారి అలవాటు చేసుకుంటే జీవితాలు నాశనం అవుతాయని, అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే లింక్స్‌పై క్లిక్ చేసేటప్పుడు, డౌన్‌లోడ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కావున క్రమశిక్షణతో బాధ్యతగా చదువుకొని తల్లిదండ్రులకు, సమాజానికి మంచి గుర్తింపు తీసుకొనిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రకాంత్‌యాదవ్, విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి


భూమిపూజ చేస్తున్న దృశ్యం

కల్లూరు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని ఏపీ ఫైనాన్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డి.రామాంజనేయులు అన్నారు. శనివారం మండల పరిధిలోని సల్కాపురం, నెరవాడ గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు ఒక విజన్‌తో పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్.ఎస్.రెడ్డి, ఈవోఆర్డీ నరేష్, ఏపీవో మద్దిశ్వరమ్మ, పీఆర్ఏఈ రవిమోహన్‌రెడ్డి, డి.రామానాయుడు, సల్కాపురం దేవేంద్రరెడ్డి, వంశీ, బతుకన్న, నాగరాజు, చంద్రకళ, శేఖర్, శ్రీను, ఖాజా, సర్వేశ్వరనాయుడు,నెరవాడ జాఫర్, పెద్దకొట్టాల రంగారెడ్డి పాల్గొన్నారు.

సూర్య

ఆదివారం | 20 అక్టోబరు 2024

# కొండాపురంలో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహణ



**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుండ్రేవుల,కొండాపురం,ఈర్లదిన్నె గ్రామాలలో శనివారం పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యములో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది మండల అధికారుల సమక్షంలో సర్పంచుల ద్వారా ఆగస్టు 23న గుర్తించిన పనులకు నేడు శంకు స్థాపన చేయడం జరిగింది.వాటిలో ముఖ్యంగా సిసి రోడ్లు ఆర్టికల్చర్ లకు నిధులు కేటాయించడం జరిగింది.వీలైనంత త్వరగా మంజూరైన నిధుల ద్వారా గుర్తించిన పనులను సకాలంలో పూర్తి చేయాలని ఉపాధి హామీ జై ఈ రంగస్వామి అన్నారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకం ద్వారా దాదాపు 17 శాఖలకు నిధులనుంచి గ్రామాలను అన్ని రంగాల్లో పరిశుభ్రత, పచ్చదనం, తాగునీరు, పర్యావరణం వంటి సమస్యలపై దృష్టి పెట్టి గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ఉపాధి హామీ పథకం ముఖ్య ఉద్దేశం. అందుకు గ్రామంలో ప్రతి ఒక్కరు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఏపీవో రామన్న అన్నారు.సచివాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తగిలి వేరువేరు ప్రాంతాల్లో ఇద్దరు వ్యక్తులు మృతి

**కర్నూల్ క్రైమ్ మేజర్ న్యూస్ :** నగరంలోని చిత్తారి గేరి కి చెందిన ముత్తు 19 సంవత్సరాల యువకుడు అమీర్ హైదర్ ఖాన్ నగర్ లో కొత్తగా నిర్మయించిన ఇంటికి వైరింగ్ చేస్తూ కరెంట్ షాక్ తగిలి మృతి చెందిన సంఘటన రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు కప్పల నగర్ లో సయ్యద్ మహమ్మద్ అనే వ్యక్తి కొత్తగా నిర్మించిన ఇంటికి వైరింగ్ చేసేందుకు చిత్తారింటికి చెందిన ముత్తు అనే వ్యక్తిని పిలిపించుకున్నాడు. ఇంటికి వైరింగ్ చేస్తుండగా శనివారం ఇంటి పక్కనే ఉన్న సర్వీస్ వైర్లకి పైపు తగిలి కరెంట్ షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ముత్తు బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని రెండో పట్టణ పోలీసులు తెలిపారు. నీటి కోసం పెడుతుండగా కరెంట్ షాక్ తగిలి మహిళ మృతి కొళాయి నీళ్ల కోసం ఇంట్లో ఉన్న ప్లగ్గు పెడుతూ ఉండగా కరెంట్ షాక్ గురై సప్త వేదమ్మ 20 సంవత్సరాల మహిళ అక్కడికక్కడే మృతి చెందింది పోలీసులు తెలిపిన వివరాల మేరకు గోకుల పాడు గ్రామానికి చెందిన సప్తవేదమ్మ గిరిబాబులు గత మూడు సంవత్సరాల క్రితం వెంకట్రమణ కాలనీలో నివాసం ఉంటున్నారు సప్తవేదమ్మ బట్టలు ఉతుకుతూ ట్యాంక్ లో నీళ్లు అయిపోవడంతో బోరు ప్లగ్ తీసి కుళాయిపులకు పెట్టేందుకు వెళ్లగా రెండు వైర్లు ఆమె చేతికి తగిలి కరెంటు శాతం గురైంది కరెంటు షాక్ గురి అయిన సప్తవేదమ్మ అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు భర్త గిరిబాబు ఆటో వేసుకొని జీవనంచి కొనసాగిస్తున్నారని భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రెండో పట్టణ పోలీసులు తెలిపారు.

# సైబర్ నేరాలు, చట్టాలపై ప్రతి విద్యార్థికి అవగాహన అవసరం.. డీఎస్పీఉపేంద్ర



కున్నూరు గ్రామంలో ప్రజలతో మాట్లాడుతున్న డీఎస్పీ

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :**ప్రస్తుతం జరుగుతున్న సైబర్నేరాలు, చట్టాల పట్ల ప్రతివిద్యార్థికి అవగాహన అవసరం అని ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్ర అన్నారు. శనివారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని మోడల్ స్కూల్ నందువిద్యార్థులకు అవగాహన కార్యక్రమం పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని అందుకు కష్టపడాల్సి వస్తుందన్నారు. మనం కన్నకలలను సాకారం చేసుకునేందుకు ఎదురయ్యే కష్టాను ఇష్టాంగా మర్చుకొని పోరాడాలన్నారు. ప్రతి విద్యార్థిని మహిళల కోసం ఉన్న చట్టాలను తెలుసుకోవాలని, మూఢనమ్మకాలను నమ్ముకోరాదని తెలిపారు. చట్టాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీఐ గంగాధర్, ప్రిన్సిపల్ షహానా పర్వీన్, సిబ్బంది. పాల్గొన్నారు.

**ఫ్యాక్షన్ గ్రామం కున్నూరులో డీఎస్పీ పర్యటన ..గొడవలు జీవితాన్ని అంధకారంలో నెట్టెస్థాయి :** గొడవలు జీవితాన్ని అందకారంలో నెట్టే స్థాయిని ప్రతి ఒక్కరు గొడవలకు దూరంగా ఉండాలని డీఎస్పీ ఉపేంద్ర కోరారు. గోనెగండ్ల మండలంలో ప్యాక్షన్ గ్రామమైన కున్నూరులో ఆయన పర్యటించారు.గ్రామస్థులతో సమావేశం అయ్యారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న పికెట్‌లో ఉన్న సిబ్బందితో ఆయన మట్లాడారు. ఈ సందర్భంగాఆయన గ్రామస్థులతో మాట్లాడుతూ గ్రామంలో సమస్యలు ఉంటే అధికారులకు తెలియజేయాలని కోరారు. లేక పోతే మా పోలీసులు దృష్టికి తీసుకువస్తే కూడా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. గొడవలు, ప్యాక్షన్ వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరించారు. సీఐ గంగధర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదాత ఆశలపై నీళ్లు చల్లిన తుఫాన్..

అకాల వర్షాలతో మొక్కజొన్న ధాన్యం వర్షార్పణం..

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లా వ్యాప్తంగా తుఫాను ప్రభావంతో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు రైతులకు కడగండ్ల మిగిల్చాయి. జిల్లాను వణికిస్తున్న తుఫాను ప్రభావంతో వర్షాలు పడుతూ ఉండడంతో నియోజకవర్గంలోని మొక్కజొన్న రైతులు నిండా మునిగిపోయా రు. ఒకవైపు తుఫాను ప్రభావంతో పొలాల్లో సాగు చేస్తున్న పంటలు దెబ్బతింటుండగా కోతకు వచ్చిన మొక్కజొన్న ధాన్యాన్ని కోసి రోడ్లపై ఆరబోసుకున్న రైతుల పరిస్థితి దారుణంగా మారింది. వర్షం తాకిడికి మొక్కజొన్న గింజలు రంగు మారడంతో పాటు రోడ్లపైనే మొలకెత్తడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వేలు, లక్ష ల రూపాయలు పెట్టుబడి పెట్టి తీరా పంట చేతికి వచ్చిన సమయానికి తుఫాను కారణంగా దెబ్బతినింది. ఆళ్లగడ్డ మండలంలోని బాచాపురం, నరసాపురం, అహోబిలం, ఇటు ఆళ్లగడ్డ –కాసింతల బైపాస్ రోడ్డులో కిలోమీటర్ల మేర మొక్కజొన్న ధాన్యాన్ని రైతులు రోడ్లపై ఆరబెట్టుకున్నారు. తుఫాను కారణంగా ధాన్యంపై టార్పలిన్ పట్టలు కప్పిఎన్నిజాగ్రత్తలుతీసుకున్నప్పటికీ ధాన్యం తడిసిపోయి మొలక ఎత్తడంతో మూడు నెలలపాటు శ్రమించిన రైతు కష్టం మూడు రోజులలో ఆవిరి అయిపోయింది. ప్రభుత్వం తమను ఆదుకోవాలని ఆళ్లగడ్డ ప్రాం తా రైతులు కోరుతున్నారు.



మొలకెత్తిన మొక్కజొన్న విత్తనాలు

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..ఎమ్మెల్యే గిత్త జయసూర్య



**పాములపాడు, మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎర్రగుడురు గ్రామంలో పల్లె పండు కార్యక్రమానికి హాజరయ్యారు ఆ కార్యక్రమం అనంతరం రైతులకు సబ్సిడీలో మినుములు శనగలు పంపిణీ చేశారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు కార్యక్రమంలో పనిశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు శనిగలు మినుములు సబ్సిడీ కొరకు గ్రామ స్థాయిలో ఉన్న వ్యవసాయ సిబ్బందిని గాని మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో తీసుకోగ లరని ఆయన ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మార్వో సుభద్రమ్మ ఎంపీడీవో చంద్రశేఖర్, నాయకులు ఆళ్లగడ్డ హరిసర్వోత్తమరావు, హరినాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణాలకు భూమి పూజ

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని నేలంపాడు,రాంపల్లె పంచాయతీల లో శనివారం సిసి రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించినట్లు ఎంపీడీవో మంజులవాణి తెలిపారు. మండలంలోని నేలంపాడు లో రూ 20 లక్షల తో,రాంపల్లె లో 4 లక్షల రూపాయల తోసిసి రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించినట్లు తెలిపారు. మొత్తం 24 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించినట్లు వివరించారు. కార్యక్రమంలో పిఆర్ ఏఈ కొండారెడ్డి,ఏపీఓ నిర్మల,పంచాయితీ కారదర్సులు శేఖర్‌రెడ్డి, రాజేష్,టిడిపి నాయకులు ఒంటెద్దు వెంకటేశ్వర రెడ్డి,జనార్ధనరెడ్డి,రాంపల్లె శివారెడ్డి, లక్ష్మిరెడ్డి,పుల్లారెడ్డి, మనోహర్‌రెడ్డి చివాలయ సిబ్బంది,ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న ఎంపీడీఓ

# పలు అభివృద్ధి పనులకు భూమి పూజ



అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల్లో భాగంగా శనివారంనాడు బనగానపల్లె మండల పరిధిలోని యనకండ్ల, హుసేనాపురం, యర్రగుడి, ఇల్లూరు కొత్తపేట గ్రామాల్లో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిం ది. గ్రామాలకు మండలస్థాయి నాయకులు చేరుకొని ఆయా గ్రామాలకు విడుదలైన నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు , కార్యకర్తలు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు క్రికెట్ టోర్నమెంట్లో విజేతలు గా గోనెగండ్ల విద్యార్థులు



**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** దసరా పండుగ సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణం నందు తాలుకా స్థాయిలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్లో గోనెగండ్లకు చెందిన మోడల్ స్కూల్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ పోటీలలో మోడల్ స్కూల్ చెందిన 8.9.10 తరగతులలో చదువుతున్న విద్యార్థులు మహమ్మద్జాయిద్, లక్ష్మినరసిం హా, సాదిక్బాషా, గణేష్ భాస్కర్నాయుడు, పాజిల్, రహాన్, చంద్రశేఖర్, ఇంతియాజ్, అన్సర్, శ్రీకాంత్, జూబేర్ లు పాల్గొన్నారు. ఈ పోటీలకు నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి దాదాపు 20 టీమ్లు పాల్గొన్నాయి. అందులో గోనెగండ్ల విద్యార్థులు విజేతలు గా నిలిచారు. బెస్ట్బ్యాట్మెన్గా లక్ష్మినరసింహ, బెస్ట్బౌర్గా ఇంతియాజ్ లు నిలిచారు. గెలుపొందిన టీమ్‌కు మెడల్స్, మొమెంటోలు అందజేశారు. శనివారం గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ షహానా పర్వీన్, పాఠశాల సిబ్బంది అభినందించారు. మరిని పోటీలలో గెలిచి పాఠశాల, మండలం పేరు నిలపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సర్వజన ఆసుపత్రిని సందర్శించిన కేంద్ర ప్రభుత్వ లక్ష్య టీం అధికారులు

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ప్రసవాలు, మాతాశిశు సంరక్షణలో నాణ్యతా ప్రమాణాలతో కూడిన వైద్యం అందించేలా ప్రసూతి విభాగాలు ఉండాలన్న ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులకు కొన్నేళ్లుగా ప్రోత్సాహకాలు ప్రకటిస్తోంది. వాటిని పొందాలంటే ప్రసూతి, చిన్న పిల్లల విభాగాలలో జాతీయ స్థాయి ప్రమాణాలు విధిగా పాటించాలి. ఆ వసతుల్ని జాతీయ స్థాయి బృందం పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేస్తే లక్ష్య ధృవపత్రాన్ని ప్రదానం చేయడంతోపాటు సదరు ప్రభుత్వ ఆసుపత్రికి కేంద్రం నుంచి ప్రోత్సాహక నిధులు ఇస్తుంది. ఈ ప్రోత్సాహకం కోసం నంద్యాల సర్వజన ఆసుపత్రి కొద్దిరోజుల క్రితమే దరఖాస్తు చేసుకోగా, శనివారం నంద్యాల సర్వజన ఆసుపత్రి లోని మాత శిశు వైద్యశాలను కేంద్ర ప్రభుత్వ లక్ష్య టీం అధికారులుసందర్శించారు. మాత శిశు సంరక్షణ వైద్యశాల లోని లేబర్‌రూం, థియేటర్ విభాగాల నిర్వహణ, క్వాలిటీ,ఇన్ఫెక్షన్ కంట్రోల్,బయోమెడికల్ వేస్టేజీ నిర్వహణ,మందుల నిర్వహణ,పరిసరాల పరిశుభ్రత,వైద్యుల పనితీరు,వైద్య సేవలు,నాణ్యత ప్రమాణాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పర్యవేక్షణాధికారి డాక్టర్ జిలానీ, సిఎస్ఆర్ఎం డాక్టర్ శిరీష,డాక్టర్ పద్మజ మాట్లాడుతూ మాత శిశు సంరక్షణ వైద్యశాల లోని వైద్య సేవలు,నాణ్యత ప్రమాణాలపై కేంద్ర బృందం సంతృప్తి వ్యక్తం చేసిందని, ఆసుపత్రి లక్ష్య అవార్డు కు ఏంపికైతే కేంద్ర ప్రభుత్వం మూడు సంవత్సరాలు పాటు ప్రతి సంవత్సరం 4 లక్షల రూపాయల ప్రోత్సాహం ఆసుపత్రికి వస్తాయన్నారు.



# పల్లెపండుగతో గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం



**గడివేముల మేజర్ న్యూస్:** పల్లె పండుగ ద్వారా గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కే బొల్లవరం, గడిగరేవుల గ్రామాలలో పల్లెపండుగ కార్యక్రమాన్ని నిర్వహించి పలు సీ.సీ రోడ్లకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వంగాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని వినూత్న పథకాలను చేపట్టారన్నారు. ప్రతిఒక్క యువతకు ఉపాధి, ఉద్యోగ అవ కాశాలు ఉండేలా ప్రణాళికలు చేపట్టారన్నారు. రెండు గ్రామలలో రూ.20లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొల్లవరం టిడిపి నాయకురాలు బత్తుల సుభద్రమ్మ, కంది శ్రీనివాసులు, దుర్వేసి కృష్ణ యాదవ్, తిరుపాడు గిరిబాబు, కోరటమది కృష్ణమాచారి, పంచాయతీ రాజ్ ఏ ఈ భాస్కర్, ఏపీ ఓ వెంకటరమణ, ఏపీఎం నాగరాజు, ఈ ఓ ఆర్ డి మహిధర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగేష్, రాచమల్లు శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వసతి గృహాలను పరిశీలించిన డోన్ జడ్జి



**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కంబాలపాడు,ఎరకలచెరువు గ్రామాల్లోని హాస్టళ్లను డోన్ జడ్జి తంగమణి శనివారం పరిశీలించారు.హాస్టళ్లలో వసతుల గురించి ఆమె వాకప్ చేసి తెలుసుకున్నారు.డోన్ జడ్జి వెంట క్రిష్ణగిరి ఎస్సై కె.మల్లికార్జున ,హాస్టల్ సిబ్బంది ఉన్నారు.

## నవంబర్ కల్ల పనులను గుర్తించండి-ఎంపిడిఓ రాణెమ్మ




**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంనందు శనివారం ఉపాధి హామీ సిబ్బందితో ఏర్పాటు చేసిన కార్యక్రమంలోఎంపీడీవో మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను నవంబర్ చివరి కల్ల పనులను గుర్తించాలని సూచించారు. పెండింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆమె అన్నారు. హౌసింగ్ లబ్ధిదారులకు 90 రోజుల మస్టర్ దినాలను కల్పించి సకాలంలో అందించాలని, అదేవిధంగా పండ్ల తోటలు పెంపకం దారులకు నెల నెల మెయింటినెన్స్ తప్పక ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ విసి.రంగస్వామి,ఏపీఓ రామన్న,ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన వార్డు మెంబర్ల శిక్షణా తరగతులు

**తుగ్గలి,మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన తుగ్గలి మండల పరిషత్ కార్యాలయంలో వార్డు మెంబర్లకు జరగుతున్న శిక్షణా తరగతులు శనివారం ముగిశాయి. ఈ శిక్షణా తరగతుల్లో ఈవోఆర్డీ శ్రీహరి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాల్లో వార్డుమెంబర్లు భాగస్వామ్యులు కావాలన్నారు. గ్రామ ప ంచాయతీల అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాల్లో, నిధుల సేకరణలో పాలుపంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శివ, రామక్రిష్ణ, గీత, ఉపసర్పంచులు, వార్డుంబర్లు పాల్గొన్నారు.

# పల్లెలకు పూర్వ వైభవం తెచ్చేందుకే పల్లె పండుగ..ఎమ్మెల్యే జయసూర్య

**ఎర్రగుడూరు భానుముక్కల గ్రామాలలో సిసి రోడ్లకు భూమి పూజ**




పల్లె పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే జయసూర్య

**పాములపాడు, మేజర్ న్యూస్ :** పల్లెలకు పూర్వవైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయ సూర్య తెలిపారు. శనివారం మండలంలోని ఎర్ర గూడూరు భానుముక్కల గ్రామంలోని సీసీ రోడ్ల పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో తాగు నీరు, విద్యుత, రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. శంకుస్థాపనచేసిన పనులన్నింటినీ త్వరగా పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేస్తామన్నారు. ఎర్రగూడూరు గ్రామానికి.28 లక్షలు, భానుముక్కల 45 లక్షలు చొప్పున నిధులు కేటాయించామన్నారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుభద్రమ్మ, ఎంపీడీవో చంద్రశేఖర్, ఏపీవో విమలమ్మ, పిఆర్ డిఈ రామ్మోహన్ ఏఈ రాఘవేంద్ర ప్రసాద్ టిడిపి నాయకులు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, ఎంపీపీ తోగూరు సరోజినీ వర్జిన్య,అళ్లగడ్డ హరి సర్వోత్తమరావు, హరినాథ్ రెడ్డి, సర్పంచ్ మంగమ్మ బాయి,సర్పంచ్ మల్లేశ్వర్ రెడ్డి,బండ్లమూరి వెంకటేశ్వరరావు, తిమ్మారెడ్డి, రాయపాటి గోవిందు, వెంకటేశ్వర్ రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, ఆదిరెడ్డి, ఉన్నం రాము చౌదరి, రఘురామిరెడ్డి , చల్ల దామోదర్ రెడ్డి పూసల కృష్ణ, భీమ శేఖర్, జనసేన రాము, తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతగా వ్యవహరిస్తే అభివృద్ధి బాట- ఎంపీడీఓ

**చాగలమర్రి , మేజర్ న్యూస్ :** వార్డు సభ్యులు బాధ్యతగా వ్యవహరిస్తే. గ్రామపంచాయతీలు అభివృద్ధి బాటలో పయనిస్తాయని ఎంపీడీఓ మంజులవాణి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ ఉపసర్పంచ్‌లు, ఇద్దరేసి వార్డుసభ్యులకు రెండురోజుల శిక్షణ శనివారంముగిసింది. ఈ శిక్షణా కార్యక్రమంలో వార్డు మెంబర్లకు, ఉపసర్పంచ్ లకు శిక్షకులు ఈఓపిఆర్డి తాహీర్‌హుసేన్, పంచాయితీ కార్యదర్శి రాజశేఖర్‌లు మొదటిరోజు పారిశుధ్యం,



శిక్షణా ముగింపు కార్యక్రమం లో మాట్లాడుతున్న ఎంపీడీఓ

గ్రామ పంచాయతీలలో వార్డు మెంబర్ల, ఉప సర్పంచుల పాత్ర, పంచా యతీ రాజ్ చట్టం గురించి వివరించారు. 2వ రోజు పంచాయతీల ఆర్థిక వ్యవహారాలు, పంచాయతీల పరిధిలో లేఅవుట్లు,నియమ నిబంధనలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వీటిలో ఉపసర్పంచ్, వార్డు మెంబర్ల పాత్ర గురించి వివరించారు. అనంతరం శిక్షణా కార్యక్రమంలో పాల్గొన వారికి సర్టిపికేట్లను అందజేశారు.ఏఓ రాజేంద్రప్రసాద్,సీనియర్ సహాయకులు బాలనరసింహులు,జూనియర్ సహాయకులు బషీర్ అహమ్మద్, ఉప సర్పంచ్లు,వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఓబులంపల్లి గ్రామంలో రూ.40 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం పనులు ప్రారంభం..

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :**ఆళ్లగడ్డ మండలంలోని ఓబుళంపల్లె గ్రామంలో శనివారం పల్లె పండుగ కార్యక్రమాల్లో భాగంగా ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద 40 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు మరి కొన్ని అభివృద్ధి పనులకు గ్రామ టీడీపీ ఇన్చార్జి గౌరు వెంకటరామిరెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి మండలానికి ప్రత్యేకంగా నిధులను మంజూరు చేసి గ్రామాల అభివృద్ధికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఓబులంపల్లి గ్రామంలో సీసీ రోడ్లతోపాటు, మరిన్ని అభివృద్ధి పనులు కూడా చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఎంపిటీసీ గౌరునాగసులోచన, ఓబుళంపల్లె,ఇంచార్జి ఎంపీడీవో హనీఫ్‌బాషా, పంచాయతీ కార్యదర్శి వలిసన్న, ఏపీవో గణేష్, టెక్నికల్ అసిస్టెంట్ రాంబాబు, ఫీల్డ్ అసిస్టెంట్ బాలకృష్ణారెడ్డి, వీఆర్వో పరమేశ్వర్ రెడ్డి, విలేజ్ సెక్రటరీ మౌలాలి, వెటర్నరీ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం, సచివాలయ వెల్ఫేర్ మోహన్ సాయి కృష్ణ, ఏఎన్ఎం నాగమణిసచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




- పార్థన్న పేరుతో కబ్జా కిరాణం
- కోట్లు పలికే స్థలం కోసం తల్లిదండ్రుల పేర్లకే ఎగనామం...
- ఆదోని ఎమ్మెల్యే మిత్రుడి ఫోర్జరీ పురాణం...

# అమ్మ దొంగా..

నిజంనిప్పులాంటిది.. ఎంత దాచాలన్నా అది దాగదు సుమా..! రక్తానికి రుచి మెరిగిన పులి తాను శాఖాహారిని బాబోయ్ అని గొంతెత్తి అరిచినా ఎవ్వరూ నమ్మరు.. అలాగే ఉంది మన ఆదోని ఎమ్మెల్యే పార్థన్న పరిస్థితి. పది మంది కనిపిస్తే చాలు తాను నీతి పరుడినంటూ వారి చేవులను తినేస్తారు. కబ్జాలు చేసే వారు తన వారు అయినా క్షమించనని ప్రగల్భాలు పలుకుతారు.గుట్టు చప్పుడు కాకుండా కోట్లు విలువ చేసే స్థలాలను ఆయన అనుచరులే కబ్జా చేశారు. ఎమ్మెల్యేకు అత్యంత ప్రియమైన మిత్రుడు, ఓ ప్రభుత్వ వైద్యుడు ఆడిన ఫోర్జరీ పురాణం ఆదోని ప్రజలకు ఆశ్చర్యానికి గురి చేసింది. ఇందుకు ఎమ్మెల్యే గారు ఊ.. అంటారా..? ఊహూ అంటారా వేచి చూడాల్సిందే మరీ...

**ఆదోని, మేజర్ న్యూస్ :** రాష్ట్రమంతా ఒక రకం... ఆదోని మాత్రం మరో రకం.. వాణిజ్య రంగంలో ఆదోని రెండవ ముంబైగా పేరు పొందడమే కాదు... కబ్జాల విషయంలో తనకు సాటి మరో ప్రాంతం లేదని మొదటి వరుసకు చేరుకుంది. ఆ కబ్జాదారుల వేధింపులతో విసిగి వేశారిన ఆదోని జనంకొత్త నాయకత్వం కోసం ఎదురు చూశారు. కూటమి పుణ్యమా అంటూ పార్థసారధి .జనం కంటికి నిజమైన నేతగా కనిపించారు. ఆయన నోటినుంచి వచ్చే ప్రతి మాట తూటల్లా ఉంటాయంటారు. ఎమ్మెల్యే ఏ వేదిక ఎక్కినా లేదా పది మంది గుమి గూడినా కబ్జాల చిట్టా విప్పేస్తారు. కబ్జా కొరలు పీకేసి ఆదోని ప్రజలకు స్వేచ్ఛనిస్తానని పదే పదే చేబుతుంటారు. తాను రోజుకు 15గంటలపాటు ప్రజల కోసమే పనిచేస్తానని నీతి కబుర్లు వల్లే వేస్తారు. అయితే ఆయన పేరుతో ఆయన అనుచరులు, సహాకారులు చేస్తున్న దోపిడి, దౌర్జన్యాలు అక్రమ కార్యకలాపాలు, అవినీతి పనులు ఆయనకు తెలియవంటే ఎవరు నమ్మరు. ఎమ్మెల్యేకు తాను ప్రాణ మిత్రుడు అంటూ చెప్పుకుంటూ తిరిగే డాక్టర్ రవి కిరణ్ అనే ప్రభుత్వ వైద్యుడు చేసిన ఫోర్జరీ కబ్జా పురాణం ఆదోని ప్రజలను ఒక్కసారిగా ఉలిక్కి పడేలా చేసింది.

**కబ్జా కిరాణం సాగిందిలా.. :**డాక్టర్ రవికిరణ్ ఎమ్మెల్యే పార్థసారధికి ప్రాణ మిత్రుడు. ఎన్నికల సమయాన డాక్టర్ పార్థసారధి రవి కిరణ్ ఇంట్లోనే ఉండి ప్రచారం సాగించి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈ ఇంటి ప్రక్కనే 6 శెంట్ల ఖాళీ స్థలం ఉంది.ఎస్‌కెడి కాలనీకి చెందిన సర్వే నెంబర్ 379బి,380ఏలో 33 వ నెంబర్ గల ప్లాట్ ప్రస్తుతం రూ.కోటికి పైగా ధర పలుకుతుంది. ఆ స్థలంపై తన ప్రాణ మిత్రుడు అయిన పార్థసారధి ఎమ్మెల్యే కాగానే తన ఇంటి ప్రక్కన ఖాళీగా ఉన్న ఆ స్థలంపై డాక్టర్ రవికిరణ్ ఆశలు పెంచుకున్నారు. ఫోర్జరీ పురాణానికి తలుపులు తెరిచారు. కురువ హనుమంతమ్మ పేరుతో ఉన్న స్థలం పత్రాలను రిజిస్ట్రేషన్ అధికారుల అండతో సంపాదించుకున్నారు. ఆ స్థలం యజమాని అయినట్టువంటి కురువ హనుమంతమ్మ ఆదోనిలో లేకపోవడంతో ధర్మవరంలో ఉన్న తన తల్లి జక్కా లక్ష్మిని కురువ హనుమంతమ్మగా ఆధార్ కార్డులో పేరు మార్పించారు. ఆఖరికి తన తండ్రి పేరు జక్కా శ్రీనివాసులు పేరు కూడ ఆధార్ కార్డులో లింగారెడ్డిగా పేరు మారిక్పంచుకొని స్థలం కొట్టేయాలనుకున్నారు. తన సమీన బంధువు అయిన కర్నూలు సురేష్ బాబుకు ఈనెల 16న ఆదోని రిజిష్టర్ కార్యాలయంలో తన తల్లి జక్కా లక్ష్మీ చేత కురువ హనుమంతమ్మ పేరు మార్పు చేసి ఆధార్ కార్డు ఆధారంగా రిజిష్టర్ చేయించారు. అయితే డాక్టర్ ఆశయాలు అడియాశలయ్యాయి. కబ్జా బాగోతం స్థలం అసలైన యజమానులకు తెలిసిపోయింది. వైద్యుడి ఫోర్జరీ ఉద్దాంతాన్ని పసికట్టినట్టువంటి స్థలం యజమానులు ఆదోనికి చేరుకొని సబ్ రిజిష్టర్ కార్యాలయం అధికారులకు, పోలీసులకు డాక్టర్ రవి కిరణ్ పై ఆయన తల్లి జక్కా లక్ష్మీపై మరో వ్యక్తిపై కూడ క్రిమినల్ చర్యలు తీసుకోవాలని హరీష్ బాబు ఫిర్యాదు చేశారు.

**కబ్జా కోరులు పీకాల్సిందే..:** డాక్టర్ రవి కిరణ్ ఎమ్మెల్యే పార్థసారధి పేరును ఉపయోగించుకొని చాలా తథంగమే నడిపారు. రిజిష్టర్ అధికారులను లోబర్చుకున్నారు. అధికారులు సైతం గుడ్డిగా ఆ స్థలాన్ని రిజిష్టర్ చేశారు. ఆధార్ కార్డులో పేరు కురువ హనుమంతమ్మ కనిపిస్తే రిజిష్టర్ సమయాన వేలి ముద్ర వేసే చోట జక్కా లక్ష్మీ పేరు వచ్చిన చూడకుండా రిజిష్టర్ అధికారులు దృతరాష్ట్ర పాత్ర పోషించి ఎమ్మెల్యే మిత్రుడికి స్థలాన్ని కట్టి పెట్టి మంచి మార్కులు కొట్టేశారు. ఈ విషయం ఆదోని అంతా మారిమ్రోగడంతో రిజిస్ట్రేషన్ అధికారులు ఎమ్మెల్యే ఇంటికి పరుగులు తీశారు. బాబోయే ఎమ్మెల్యే పేరు చేబుతునే ఈ పనికి పూనుకున్నామని లబోదిబోమన్నారు. మరీ స్నేహితుడు చేసిన ఘణ కార్యానికి ఎమ్మెల్యే పార్థ సారధి మెచ్చుకుంటారా..ఊహూ అంటారా.. ఊహూ అంటారా.. చూడాలని ఆదోని జనం వెయ్యి కళ్లతో చూస్తున్నారు.

**క్రిమినల్ చర్యలు తీసుకోవాలి.. :** కబ్జాలకు పాల్పడమేకాకుండా మోసం చేసిన డాక్టర్ రవికిరణ్ ఆయన తల్లి జక్కా లక్ష్మీతోపాటు మరోకరిపై స్థలం యజమానులు శనివారం సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం అధికారులకు, పోలీసులకు స్థలం యజమాని కుమారుడు హరీష్ ఫిర్యాదు చేశారు. వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ఇలాంటి కబ్జాదారుల ఆగడాల ఆదోనిలో మరింత పెట్రేగిపోవడం ఖాయమని మీడియాకు వివరించారు. ఎమ్మెల్యేను మోసగించిన ఆ ప్రభుత్వ వైద్యుడి పురాణం ఏ మలుపు తిరుగుతుందో ఆదోనిలో వేచి చూడాలి మరీ..



సబ్ రిజిస్ట్రార్‌కు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

# పెండింగ్ క్లెయిమ్స్‌ను వెంటనే పరిష్కరించాలి

## – జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్, అబ్జెక్షన్‌లను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష ఆదేశించారు. శనివారం స్పెషల్ సమ్మరీ రివిజన్-2025 అంశంపై ఈఆర్‌ఓ, ఏఈఆర్‌ఓలతో కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 29వతేదీన డ్రాఫ్ట్ రోల్‌ప్రచురించాల్సిన ఉందన్నారు. ఈ సమయం చాలా కీలకమని, ఈ లోపు ఎన్నికల కమీషన్ గైడ్‌లైన్స్ ప్రకారం చేయాల్సిన ప్రక్రియలను పూర్తి చేయాలన్నారు. ప్రతి ప్రక్రియను జాగ్రత్తగా చేయాలన్నారు. కర్నూలు నియోజకవర్గానికి సంబంధించి 625, ఆదోని నియోజకవర్గానికి సంబంధించి 520, ఎమ్మిగనూరు నియోజకవర్గానికి సంబంధించి 375క్లెయిమ్స్ పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. డెమొగ్రాఫిక్ సిమిలర్‌ఎంట్రీస్‌కు సంబంధించి 19వేల వరకు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని ఇప్పటికే పూర్తి చేయాల్సిండగా ఎందుకు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ ప్రశ్నించారు. 30రోజుల్లో వీటిని పరిష్కరించాలన్నారు. నిర్దేశించిన సమయంలోపు ప్రతి ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్‌లో ఆయా నియోజకవర్గాల ఈఆర్‌వోలు బి.నవ్య, మౌర్యభరద్వాజ్, భరత్‌నాయక్, సందీప్‌కుమార్, నాసరరెడ్డి, విశ్వనాథ్, రామునాయక్, డీఆర్‌ఓ చిరంజీవి పాల్గొన్నారు.



టెలీకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

# పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం : ఎస్పీ



చెక్కు అందజేస్తున్న జిల్లా ఎస్పీ

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** పోలీసు కుటుంబాలకు అండగా ఉంటామని కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. విధి నిర్వహణలో వివిధ కారణాలతో, అసాంఘిక శక్తి చేతిలో మృతిచెందిన పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం జిల్లా పోలీసు శాఖ కృషి చేస్తుందన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో విధి నిర్వహణలో మృతిచెందిన పోలీసు కుటుం సభ్యులతో ఎస్పీ సమావేశం నిర్వహించారు. కుటుంబ స్థితిగతులు, బాగోగులు, రావాల్సిన బెనిఫిట్స్‌ను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సంక్షేమం కోసం అత్యధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. సమస్యలు పరిష్కరించేందకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఏమైనా సమస్యంటు డీపీవో సిబ్బందిని సంప్రదించవచ్చన్నారు. అనంతరం రూ.లక్ష కార్పస్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డీఎస్పీ బాబుప్రసాద్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ సీఐలు ప్రసాద్,కేశవరెడ్డి, ఆర్ఐ నారాయణ, పోలీసు సంఘం అధ్యక్షుడు నాగరాజు, డీపీవో సూపరింటెండెంట్‌లు, అమరవీరుల పోలీసు కుటుంబాలు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఫైనాన్స్ మెంబర్

# మహానందిలో పూజలు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో విద్యుత్ శాఖ ఫైనాన్స్ మెంబర్ వెంకట రామారెడ్డి పూజలు నిర్వహించారు. శనివారం కుటుంబ సమేతంగా వచ్చిన ఆయనకు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీ కామేశ్వర సమేత మహానందీశ్వర స్వామి వార్లకు అభిషేకార్చన పూజలు నిర్వహించారు. వేదపండితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేయగా అధికారులు శేష వస్త్రంతో సత్కరించారు. వీరి వెంట ఏడి సుబ్రమణ్యం, ఎఇ ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


మహానంది క్షేత్రంలో ఎపిఇఆర్‌సి మెంబర్‌ను ఆశీర్వదిస్తున్న వేదపండితులు

## తక్కువ ధరకే పేదల కడుపు నింపాలన్నదే...

# కూటమి ధ్యేయం

- అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బుడ్డా
- పేదలకు వరం అన్నా క్యాంటీన్
- డంపుయార్డును పరిశీలించిన ఎమ్మెల్యే బుడ్డా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చే పేదలకు అతి తక్కవ ధరకే ఆహారం అందించి వారి కడుపులు నింపాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం పాతబస్టాండ్‌లోని అన్నా క్యాంటిన్ ప్రారంభోత్సవాన్ని మున్సిపల్ కమీషనర్ రమేష్ బాబు, చైర్మన్ మారూఫ్ ఆసియాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి హాజరై ప్రారంభించి ప్రజలకు అందిస్తున్న అల్పాహార నాణ్యతను పరిశీలించారు.


అల్పాహారాన్ని రుచి చూస్తున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ముందుగా ఎమ్మెల్యే బుడ్డాను మున్సిపల్ అధికారులు ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ పేదలు ఆకలితో అలమటించకూడదనే సంకల్పంతో అతి తక్కువ ధరకు అల్పాహారం, భోజనాన్ని అందించేందుకు


అన్నా క్యాంటిన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుడ్డా

ప్రభుత్వం అన్నాక్యాంటిన్‌లకు శ్రీకారం చుట్టిందని అన్నారు. పేదల సంక్షేమానికి, వారి అభివృద్ధికి కట్టుబడి పనిచేసే ఏకైక ప్రభుత్వం కూటమినే అని అన్నారు.అన్నా క్యాంటిన్ ఏర్పాటు పేదలకు వర మని, క్యాంటిన్‌లో నాణ్యమైన శుచి శుభ్రతతో ప్రజలకు రుచికరమైన భోజనం అందించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, తనతో సహా ప్రజలకే సేవచేసేందుకే ఉన్నామనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకొని అంకితభావంతో పనిచేయాలని అన్నారు. అనంతరం వడ్లరామాపురం రస్తాలో ఏర్పాటు చేసిన వర్మికంపోస్టు యార్డు(డంపుయార్డు)ను ఎమ్మెల్యే పరిశీలించారు. చుట్టపక్కల ప్రాంతలా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా డంపుయార్డు నిర్వహణ చేపట్టాలని అధికారలను ఆదేశించారు. డంపుయార్డు ద్వారా ఏ చిన్న నష్టం కూడా ప్రజలకు రాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. నియోజవర్గం లోని అన్ని గ్రామాల, పట్టణాలను అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నదే తన ద్యేయమని అందుకు అనుగుణంగా అధికారులు, ప్రజా ప్రతినిదులు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల, పట్టణ అధ్యక్షులు శివప్రసాద్ రెడ్డి, వేణుగోపాల్, టిటిపి నాయకులు గోవిందరెడ్డి, యుగంధర్ రెడ్డి, మైనార్టీ నాయకులు కలిముల్లా, షాబుద్దీన్, మొహబ్‌తుల్లా, నాగూర్‌ఖాన్, కురుకుంద బాబు, గ్రానైట్ రసూల్, రామ్మూర్తి, సతీష్, మల్లికార్జున రెడ్డి, రాజారెడ్డి,కోయమున్నా, మద్దిలేటి, కోఆప్షన్ సభ్యులు ఎంఎ రషీద్, శ్రీకాంత్‌గౌడు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది , టిడిపి నాయకులు , కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పీఎం పథకాల లక్ష్యాలను అధిగమించండి

## – గ్రామస్థాయిలో బీమాపై ప్రచారం చేయండి

## – బ్యాంకర్లతో కలెక్టర్ రాజకుమారి


ప్రధానమంత్రి సురక్ష బీమా పథకాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాజకుమారి, బ్యాంకర్లు

**నంద్యాలకల్చరల్, మేజర్‌న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాల రుణాల మంజూరులో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కేటాయించిన లక్ష్యాలను మించి వృద్ధిరేటు సాధించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి బ్యాంకర్లు, సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన, ప్రధాన మంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన, ప్రభుత్వ పథక రుణాల మంజూరుపై జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్‌తో కలిసి బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈకార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ నరసింహరావు, ఏపీజీబీ రీజనల్ మేనేజర్ వెంకటరమణ, ఫైన్స్ లిటరసీ ప్రతినిధి ఆంజనేయులు, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డీఆర్‌డీఏ పిడి శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథక రుణాల మంజూరుకు సంబంధించి అధికారులతో పాటు బ్యాంకర్లు కూడా సహకారం ఇచ్చి లబ్ధిదారుల అభ్యున్నతికి పాటుపడాలని సూచించారు. ప్రతి ఇళ్లు ఒక పారిశ్రామిక పరిశ్రమ కావాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన ఉద్దేశమని పిఎంఎఫ్‌ఎంఈ, ముద్ర రుణాలు, చేనేత కార్మికులు, స్వయం సహాయక సంఘాలు, పిఎంఈజీపీ, పశుపోషణ తదితర రుణాలకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలను సాధించలేక పోవడానికి గల కారణాలను విశ్లేషించాలని ఎల్డీఎం, బ్యాంకర్లను కలెక్టర్ ఆదేశించారు. బ్యాంకుల వారిగా కేటాయించిన లక్ష్యాల సాధనపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించి రుణాలు మంజూరు చేయడంలో జాప్యం ఎందుకు చేస్తున్నారని కలెక్టర్ బ్యాంకర్లను ప్రశ్నిస్తూ ఆలస్యం చేయకుండా బ్యాంకర్లు, అధికారులతో సమన్వయం చేసుకుని లబ్ధిదారుల రుణాల మంజూరుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశిస్తూ లక్ష్యాల సాధనలో నంద్యాల జిల్లాను టాప్ 5లో ఉంచాలన్నారు. కౌలు రైతులకు, పారిశ్రామిక రంగాలకు, పశుపోషణకు, చేపల ఉత్పత్తిదారులకు లక్ష్యానికి మించి రుణాలు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎవరికైతే అవసరం ఉందో అలాంటి వారికి మానవతా దృక్పథంతో సపోర్ట్ ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. బ్యాంకుల వారీగా లక్ష్యాల ప్రగతిపై ప్రతి 15రోజులకు ఒకసారి నివేదికలు అందజేయాలని కలెక్టర్ ఎల్డీఎంను ఆదేశించారు. నవంబర్ రెండో వారంలో జరిగే సమావేశానికి 50శాతం లక్ష్యం పూర్తి కావాలని కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు. సామాన్య ప్రజలకు ప్రమాద బీమా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన పథకాల కింద అర్హులైన ఖాతాదారులను నమోదు చేయించి స్కీం ఉపయోగాలను వివరించాలన్నారు. 2025 జనవరి 15 వరకు 90రోజుల పాటు గ్రామస్థాయిలో గ్రామసభలు నిర్వహించి కేటాయించిన లక్ష్యాలను మించి అధిగమించాలని కలెక్టర్ బ్యాంకర్లు, సంబంధిత అధికారులను ఆదేశించారు.

# బురదగుంటగా మారిన నాగరకన్వి, హోన్నూర్ రోడ్డు

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** కురుస్తున్న వర్షాలకు హోన్నూర్ గ్రామ పంచాయితీలోని నాగరకన్ని, హోన్నుర్, హోన్నూర్ క్యాంఫ్ గ్రామాల రోడ్లు బురదగుంటగా మారాయి. రోడ్ల దుస్థితి,ఇలా ఉంటే వాహనాలు నడిచేది ఎలా అని ఆయా గ్రామ ప్రజలు వాపోతున్నారు.గ్రామాలకు చెందిన ప్రజలు,రైతులు పనుల నిమిత్తం విద్యార్థులు ఉన్నత చదువులకు నిత్యాం హొళగుంద కేంద్రానికి రాకపోకాలు చేస్తుంటారు.వాహనాలకు కాదు కదా మనుషులు నడవడానికి వీలుపడని రోడ్లలో నరకయాతనం సాగిస్తున్నామని ప్రజలు చెప్పారు.మా గ్రామాల రోడ్ల గురించి ఎవ్వరు పట్టించుకోవడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు.సంబంధిత ఉన్నతాధికారులు ఒక్కసారీ మా గ్రామాలను సందర్శిస్తే మేము పడే ఇబ్బందులు తెలుస్తాయని ప్రజలు అంటున్నారు.గ్రామాల రోడ్లు మరమ్మత్తుకు టీడీపీ తాలుకా ఇన్‌చార్జ్ వీరభద్రగౌడ,నాయకుడు మిక్కిలినేని ప్రసాద్ ఇటివల కర్నూల్ జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషను కలిసి విన్నమించారు.రోడ్లు మరమ్మత్తుకు నిధులను సమకూర్చి వెంటనే మరమ్మత్తు పనులు మొదలు పెట్టాలని కోరారు.


నాగరకన్వి, హోన్నూర్ రోడ్డు దుస్థితి


జిల్లా కలెక్టర్‌ను విన్నమిస్తున్న ఇన్‌చార్జ్ వీరభద్రగౌడ, నాయకుడు మిక్కిలినేనిప్రసాద్